PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

బుధవారం 19-11-2025 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 75 | WWW.MEKARTHI DINAPATRIKA.COM



జర్నలిస్టులకు ఆహ్వానం

నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రిక పత్రికలో

అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు

జర్నలిస్టులు కావలెను

సంప్రదించాల్సిన నెంబర్స్

9014726022,6302041083


# తెలంగాణకు నాలుగో అద్భుతంగా ఆర్ఎఫ్‌సీ

సీఎం రేవంత్ రెడ్డి .. రామోజీరావు 89వ జయంతి సందర్భంగా ఎక్సలెన్స్ అవార్డులు

ప్రత్యేక అతిథిగా ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు , గవర్నర్ జిష్ణుదేవ్, ఏపీ సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, రామ్మోహన్‌నాయుడు, బండి సంజయ్ తదితరులు హాజరు

తెలుగు సినిమాకు ఆర్ఎఫ్‌సీ అందించిన సేవలను ముఖ్యమంత్రి గుర్తుచేసుకున్న సీఎం



హైదరాబాద్ : హైదరాబాద్‌లో జరిగిన రామోజీ ఎక్సలెన్స్ అవార్డులు- 2025 కార్యక్రమం రామోజీరావు 89వ జయంతిని పురస్కరించుకుని విశిష్టంగా నిర్వహించబడింది. ఈ వేడుకలో పాల్గొన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రామోజీ ఫిల్మ్ సిటీని రాష్ట్రానికి "నాలుగో అద్భుతం"గా వర్ణిస్తూ ప్రత్యేక ప్రశంసలు తెలిపారు. ఈ సందర్భంగా అనేక మంది ప్రముఖులు రామోజీరావు విజన్‌ను, ఆయన నిర్మించిన సామ్రాజ్యాన్ని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ మహేశ్ వర్మ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి,

(మిగతా 2వ పేజీలో)



## మహిళా సమానత్వం- రాజ్యాంగ మార్గదర్శకత్వంలో దేశప్రగతి ::: సీజేఐ గవాయ్:

ప్రతి రంగంలో మహిళల పెరుగుతున్న వంతు దేశ పురోగమనానికి స్పష్టమైన సూచన

సమాన హక్కులు, న్యాయ పరిరక్షణ, రాజ్యాంగ సవరణల ప్రాధాన్యాన్ని ముఖ్యంగా రేఖాంకనం

అమరావతి: భారత సమాజంలో మహిళల స్థానం వేగంగా బలపడుతుందని, అన్ని రంగాల్లో వారు సాధిస్తున్న విజయాలు దేశ అభివృద్ధికి ప్రతిబింబమని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా న్యాయ వ్యవస్థలో

(మిగతా 2వ పేజీలో)



## బిసి హక్కులెదురైతే రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం

సమాజాన్ని అవమానిస్తే పెద్దఎత్తున పోరాటం తప్పదు

స్థానికంకు ముందు కోటా పెంపుపై నిర్ణయం కావాలి

ప్రధాని సమక్షంలో అన్ని పార్టీలతో చర్చ అవసరం

బిసిల వాటాను చట్టబద్ధంగా మాత్రమే నిర్ధారించాలి

తొలి డిసెంబర్‌లో జాతీయ రాజధానిలో విస్తృత ముట్టడి

సామాజిక సమానత్వ రన్‌లో నేతల ఘాటైన వ్యాఖ్యలు

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికలకు ముందుగా బీసిల వాటా సవరణపై స్పష్టమైన నిర్ణయాన్ని ప్రకటించాలని సమాజ నేతలు ప్రభుత్వాన్ని కోరారు. కోటాలో పెంపు లేకుండా ప్రక్రియను వేగంగా ప్రారంభిస్తే బీసిల ఆగ్రహం తీవ్రమవుతుందని స్పష్టం చేశారు. హక్కుల సాధన కోసం కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు

(మిగతా 2వ పేజీలో)

## ఈరోజు మంత్రివర్గ సమావేశం... కీలక నిర్ణయాలపై దృష్టి

పాలన, సమావేశాలు, రిజర్వేషన్ అంశాలతో విస్తృత చర్చకు సిద్ధం

గిగ్ కార్మికుల ముసాయిదా, ప్రజా పాలన ప్రత్యేక ఉత్సవాల తుది రూపకల్పన

అంతర్జాతీయ సదస్సు ఏర్పాట్లు, విదేశీ అతిథుల సౌకర్యాలు, భద్రతా ప్రణాళిక

స్థానిక సంస్థల ఓటింగ్ ప్రక్రియ, బిసి కోటాపై సుదీర్ఘ పరిశీలన



హైదరాబాద్: తెలంగాణ మంత్రివర్గం నేడు సమావేశం కానుంది. మధ్యాహ్నం మూడు గంటలకు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన ప్రారంభ మయ్యే ఈ భేటీలో పలు కీలక అంశాలు చర్చకు రానున్నాయి. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ వ్యవహారంపై నిర్ణయాన్ని తీసుకునే అవకాశముందని అధికార వర్గాలు సూచిస్తున్నాయి. అదనంగా బీసి రిజర్వేషన్ల అమలు, హైకోర్టు తాజా తీర్పులు మరియు సంబంధిత పరిపాలనా అంశాలపై లోతుగా సమీక్ష జరగనుంది. ఓటింగ్ నిర్వహణపై స్పష్టమైన దిశను ఖరారు చేయడంలో మంత్రివర్గం ముఖ్యమైన తీర్మానాలు ఆమోదించే అవకాశం ఉంది. కోర్టు పరిమితుల కారణంగా ప్రభుత్వానికి

(మిగతా 2వ పేజీలో)

## హిందువులు ఓటు బ్యాంకుగా మారాలని బండి సంజయ్ పిలుపు

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితంపై కీలక వ్యాఖ్యలు

మతం మారినవారు తిరిగి హిందూ ధర్మంలోకి రావాలని విజ్ఞప్తి



## 2028లోనే భారత చంద్రయాన్-4

ఏడాది లోపే ఏడు కీలక లాంచింగ్‌లకు ఇస్రో సిద్ధత

2035 నాటికి భారత స్వంత అంతరిక్ష కేంద్రం లక్ష్యం

2040లో చంద్రుడిపై భారతీయుల అడుగులు పెట్టే ప్రణాళిక



కోల్‌కతా: వచ్చే కొన్ని సంవత్సరాల్లో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) అతి ముఖ్యమైన పలు ప్రయోగాలను చేపట్టే దిశగా వేగంగా పని చేస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొత్తం ఏడు రాకెట్ ప్రయోగాలకు ఏర్పాట్లు జరుగుతున్నాయని ఇస్రో చైర్మన్ వి. నారాయణన్ వెల్లడించారు. శాస్త్ర%-%సాంకేతిక రంగంలో భారతం మరింత ముందుకు సాగేందుకు ఈ చర్యలు సాయపడతాయని ఆయన వివరించారు. వాణిజ్య కమ్యూనికేషన్ ఉపగ్రహాలు, బహుళ పీఎస్ఎల్‌వీ, జీఎస్ఎల్‌వీ ప్రయోగాలు ఇందులో భాగమని తెలిపారు. పూర్తిగా భారత పరిశ్రమలు తయారు చేసిన తొలి పీఎస్ఎల్‌వీని కక్ష్యలోకి పంపేందుకు

(మిగతా 2వ పేజీలో)

## ఐబొమ్మ, బప్పంటీవీ బంద్

తెలంగాణ పోలీసుల ఆపరేషన్‌తో కుప్పకూలిన పైరసీ నెట్‌వర్క్

ప్రముఖ పైరసీ సైట్ల మూసివేతకు కారణమైన ఇమ్మడి రవి అరెస్టు

సినీ నిర్మాతల ఫిర్యాదులపై ప్రత్యేక దర్యాప్తు వేగవంతం

హైదరాబాద్ : పైరసీ ప్రపంచంలో కీలకస్థానంలో ఉన్న ఐబొమ్మ, బప్పం టీవీల కార్యకలాపాలు తెలంగాణ సైబర్ క్రైమ్ దాడితో పూర్తిగా నిలిచిపోయాయి. గతంలో "మమ్మల్ని ఆపలేరు, మా వద్ద కోట్ల మందికి సంబంధించిన డేటా ఉంది" అంటూ ధైర్యంగా సవాలు విసిరిన నిర్వాహకుడు ఇమ్మడి రవినే చివరకు అదే వెబ్‌సైట్లను స్వయంగా మూసివేయాల్సిన పరిస్థితికి పోలీసులు తెచ్చారు. శనివారం ఇమ్మడి రవిని అదుపులోకి తీసుకున్న అధికారులు, అతడి నుంచి సర్వర్ యాక్సెస్, లాగిన్ క్రెడెన్షియల్స్, ఆపరేట్ చేసిన మాడ్యూళ్ల వివరాలు సేకరించారు. అతడితోనే ఆ ప్లాట్‌ఫార్మ్‌లను డిసేబుల్ చేయించి, పైరసీ రాకెట్‌కు గట్టి దెబ్బ కొట్టారు. ఈ చర్యపై సినీ పరిశ్రమ నుంచి తెలంగాణ పోలీసులకు ప్రశంసల వెల్లువ వచ్చింది. కేసు తీవ్రతను దృష్టిలో ఉంచుకుని న్యాయస్థానంలో హాజరైన రవికి రిమాండ్ విధించగా, ఇంకా లోతైన విచారణ కోసం

(మిగతా 2వ పేజీలో)

## భవిష్యత్ రైల్వే ప్రాజెక్టులకు మార్గదర్శకంగా మోదీ సూచనలు

హైస్పీడ్ నిర్మాణ బృందానికి ప్రధాని ప్రత్యేక ఆదేశాలు

ఇంజనీర్ల పరిశీలనలు తదుపరి ప్రణాళికలకు ఉపయోగకరం

బుల్లెట్ రైల్వే పనులపై సూరత్‌లో సమీక్షా సమావేశం



న్యూఢిల్లీ: ముంబై- అహ్మదాబాద్ హైస్పీడ్ రైలు వ్యవస్థపై పనిచేస్తున్న ఇంజనీరింగ్ బృందంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. నిర్మాణ దశలో ఎదురవుతున్న ప్రతీ అనుభవం, నేర్చుకున్న పాఠాలు, సాంకేతిక సవాళ్లను సమగ్రంగా లిఖిత పూర్వకంగా నమోదు చేయాలని ఆయన వారికి సూచించారు. ఈ సమాచారం భవిష్యత్తులో చేపట్టబోయే హైస్పీడ్ రైలు ప్రాజెక్టులకు మార్గనిర్దేశకంగా నిలుస్తుందని స్పష్టం చేశారు. శనివారం గుజరాత్ పర్యటనలో భాగంగా మోదీ సూరత్‌లో ఎంఏహెచ్ఎస్ఆర్ ప్రాజెక్ట్ పురోగతిని సమీక్షించారు. ఇంజనీర్లతో మాట్లాడుతున్న సమయంలో ప్రతీ దశను 'బ్లూ బుక్' తరహాలో నమోదు చేయాలని సూచించారు. రాబోయే సంవత్సరాల్లో భారత్‌లో మరిన్ని బుల్లెట్ రైలు మార్గాలు ఆవిర్భవించాలంటే ఈ ప్రాజెక్టుపై పనిచేస్తున్న నిపుణుల సహకారం ఎంతో కీలకమని ఆయన గుర్తుచేశారు.

# మహిళా సమానత్వం- రాజ్యాంగ మార్గదర్శకత్వంలో దేశప్రగతి



మహిళల భాగస్వామ్యం పెద్దఎత్తున పెరుగుతూ ఉండటం సమాన అవకాశాల సూచికగా నిలుస్తుందని చెప్పారు. దిగువ కోర్టుల్లో మహిళా న్యాయాధికారులు 60%-%70% ఉన్న పరిస్థితి దేశ ఆర్థిక, సామాజిక, రాజకీయ దిశల్లో జరుగుతున్న మార్పులకు నిదర్శనమని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఏపీ హైకోర్టు న్యాయవాదుల సంఘం విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాన అతిథిగా పాల్గొన్న సీజేఐ గవాయ్ ప్రధానోపన్యాసం చేశారు. ప్రజలు తమ హక్కులపై అవగాహన పెంపొందించుకున్నప్పుడే న్యాయం పొందగలరని స్పష్టం చేశారు. ప్రాథమిక హక్కులకు భంగం కలిగిన వేళ కోర్టులను ఆశ్రయించే అధికారం రాజ్యాంగం ఇవ్వడం ప్రజాస్వామ్య బలం అని వ్యాఖ్యానించారు. రాజ్యాంగంపై అంబేడ్కర్ అభిప్రాయం గురించి మాట్లాడిన గవాయ్, ఆయన దాన్ని ఒక స్తబ్ధ పత్రంలా చూడలేదని, కాలానికి అనుగుణంగా మార్పులు జరగాలని ఆశించారని గుర్తుచేశారు. అందుకే పరిస్థితులు మారినప్పుడల్లా అవసరమైన సవరణలు చేయడం కొనసాగుతోందని చెప్పారు. జస్టిస్ గవాయ్ రాజ్యాంగం ప్రతి వ్యవస్థకు తన పరిధులు స్పష్టంగా నిర్దేశించిందని చెప్పారు. ఒక వ్యవస్థ మరొకదానిలో జోక్యం చేసుకుంటే ప్రజాస్వామ్య నిర్మాణం విచ్ఛిన్నం అవుతుందని హెచ్చరించారు. అణగారిన వర్గాలకు ఈ దేశంలో ఉన్నత స్థాయిలో సేవ చేసే అవకాశం రావడం రాజ్యాంగ దృష్టి వల్లేనని పేర్కొన్నారు. ప్రస్తుత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కేఆర్ నారాయణన్, రామ్‌నాథ్ కోవింద్, బాలయోగి వంటి నాయకుల ఉదాహరణలు ఇచ్చారు. చిన్నచిన్న వర్గాల నుంచి కూడా దేశ నాయకత్వం వచ్చిందంటే అది రాజ్యాంగ శక్తి అని అన్నారు. తాను పుట్టిన మహారాష్ట్రలోని అమరావతి నుంచి ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి రావడం యాదృచ్ఛికమని, సీజేఐగా అయ్యాక మొదట అక్కడికే వచ్చానని, పదవీ విరమణ దశలో మళ్లీ అదే చోట నిలబడటం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అంబేడ్కర్ దృష్టిలో సమానత్వం కేవలం పత్రాల్లో ఉండకూడదని, అది నిజ జీవితంలో ప్రతిఫలించాలనే ఆలోచన ఎంతో గొప్పదని గవాయ్ అన్నారు. ఒక ఉన్నతాధికారుల కుటుంబం పిల్లలకు లభించే విద్యా అవకాశాలు ఒక పేద రైతు బిడ్డకు దొరకవని, అందుకే రిజర్వేషన్లలో క్రిమిలేయర్ భావనను తన తీర్పులో ప్రాధాన్యంగా పేర్కొన్నానని చెప్పారు. సావిత్రీబాయి పూలే, జ్యోతిరావు పూలే మహిళా హక్కుల కోసం చేసిన పోరాటం గురించి కూడా స్మరించారు. దేశ అభివృద్ధి కోసం న్యాయ, సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వం అనివార్యం అని, ఇది మరింత విస్తరించడానికి మనందరం కట్టుబడి ఉండాలని సీజేఐ పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య బలం పెరగాలంటే ఇంకా అనేక చర్యలు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. హైకోర్టు సీజే జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ, రాజ్యాంగం దేశ సమగ్రతకు ప్రతీక అని, దశాబ్దాలుగా మనం సాధించిన మైలురాళ్లు గర్వకారణమని తెలిపారు. అణగారిన వర్గాలకు అనేక రక్షణలు కల్పించడం రాజ్యాంగ విశిష్టత అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ జస్టిస్ గవాయ్ మానవతా విలువలను ఆచరిస్తూ సమానత్వాన్ని అమలు చేసే గొప్ప న్యాయమూర్తి అని అన్నారు. శాసన, కార్యనిర్వాహక, న్యాయ, మీడియా అనే నాలుగు స్తంభాల వల్లే భారత ప్రజాస్వామ్యం శక్తివంతంగా నిలిచిందని వ్యాఖ్యానించారు. అదనంగా అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు కలిగినీడి చిదంబరం కూడా మాట్లాడారు.

# 2028లోనే భారత చంద్రయాన్-4

ఏర్పాట్లు పూర్తయినట్లు పేర్కొన్నారు. చంద్రయాన్-4 మిషన్‌కు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని నారాయణన్ చెప్పారు. ఇది భారత చంద్ర అన్వేషణలో కీలక దశగా నిలుస్తుందని అన్నారు. 2028లో ఈ చంద్రయాత్రను నిర్వహించడానికి లక్ష్యం నిర్ణయించినట్లు వెల్లడించారు. జపాన్ ఏరోస్పేస్ ఎక్స్‌ప్లోరేషన్ ఏజెన్సీతో కలిసి లూపెక్స్ కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు వివరించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని రాకెట్ తయారీ సామర్థ్యాన్ని మూడింతలు పెంచేందుకు చర్యలు మొదలయ్యాయని తెలిపారు.

**మానవ సహిత అంతరిక్ష ప్రణాళికలు**

స్వదేశీ అంతరిక్ష కేంద్రం (ఇండియన్ స్పేస్ స్టేషన్) నిర్మాణం దిశగా కూడా భారత్ ముందడుగు వేసిందని నారాయణన్ తెలిపారు. 2035 నాటికి ఇది అంతరిక్షంలో స్థాపించబడుతుందని పేర్కొన్నారు. ఐదు మాడ్యూల్స్‌తో ఉండే ఈ కేంద్రంలో తొలి మాడ్యూల్‌ను 2028లో కక్ష్యలో ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు. మానవ సహిత భారత అంతరిక్ష యాత్ర 2027లో జరిగే అవకాశం ఉందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచన మేరకు 2040 నాటికి భారతీయ వ్యోమగాములను చంద్రుడిపైకి పంపి, సురక్షితంగా భూమికి తీసుకువచ్చే ప్రయత్నం చేయాలని ఇస్రో లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. అంతర్జాతీయ అంతరిక్ష ఆర్థిక వ్యవస్థలో భారత్ వాటా ప్రస్తుతం 2 శాతం కాగా, 2030 నాటికి దీన్ని 8 శాతానికి పెంచాలని యోచిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 450కి పైగా పరిశ్రమలు, 330కు చేరువైన స్టార్టప్‌లు అంతరిక్ష రంగంలో పాల్గొంటున్నాయని, రానున్న కాలంలో ఈ భాగస్వామ్యం మరింత పెరుగుతుందని అన్నారు.

**చంద్రయాన్-4 లక్ష్యం ఏమిటి?**

చంద్రుడి ఉపరితలం నుంచి మట్టి, రాళ్ల నమూనాలను సేకరించి భూమికి తీసుకురావడమే చంద్రయాన్-4 ప్రధాన ఉద్దేశ్యం. ఇప్పటి వరకు అమెరికా, రష్యా, చైనా మాత్రమే ఇలాంటి సాంకేతికత ప్రదర్శించాయి. భారత్ ఈ మిషన్‌ను విజయవంతం చేస్తే ప్రపంచంలో నాలుగో దేశంగా నిలుస్తుంది. లూపెక్స్ ప్రయోగం చంద్రుడి దక్షిణ ధృవ ప్రాంతంలో మంచు రూపంలో ఉన్న నీటిని పరిశీలించడమే లక్ష్యంగా రూపొందించబడింది. చంద్రునిపై మానవ యాత్రను నిర్వహించేందుకు భారత్ ప్రయత్నిస్తుండగా, అమెరికా ఆర్టిమిస్ కార్యక్రమం, చైనా 2030 చంద్రయాత్ర ప్రాజెక్టులతో ఇదే దిశగా సాగుతున్నాయి.





# హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియం వద్ద కాలిబూడిదైన ఎలక్ట్రిక్ కారు

## పార్కింగ్‌లో ఉన్న కారులో అకస్మాత్తుగా చెలరేగిన మంటలు

**ప్రమాదంలో మరో కారు పాక్షికంగా ధ్వంసం**

**అరగంట శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చిన ఫైర్ సిబ్బంది**

**ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్న అధికారులు**

**ప్రమాద కారణాలపై పోలీసుల దర్యాప్తు ప్రారంభం**

హైదరాబాద్ నగరంలోని ఎన్టీఆర్ స్టేడియం సమీపంలో ఆదివారం మధ్యాహ్నం ఓ ఎలక్ట్రిక్ కారులో అకస్మాత్తుగా మంటలు చెలరేగి కలకలం సృష్టించాయి. ఈ అగ్నిప్రమాదంలో కారు పూర్తిగా కాలి బూడిదైంది. మంటల తీవ్రతకు సమీపంలో పార్క్ చేసి ఉన్న మరో కారు కూడా పాక్షికంగా దెబ్బతింది. వివరాల్లోకి వెళితే, నారాయణగూడ పరిధిలోని ఎన్టీఆర్ స్టేడియం వద్ద పార్క్ చేసి ఉన్న ఓ ఎలక్ట్రిక్ కారు నుంచి ఒక్కసారిగా దట్టమైన పొగలు, మంటలు వ్యాపించాయి. ఇది గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది, సుమారు అరగంట పాటు శ్రమించి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటన కారణంగా ఆ ప్రాంతంలో కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. గాంధీనగర్, దోమలగూడ పోలీసులు వెంటనే రంగంలోకి దిగి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. ప్రమాద సమయంలో వాహనంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని, ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు తెలిపారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదని, సాంకేతిక లోపం ఏమైనా ఉందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని ఓ సీనియర్ పోలీసు అధికారి వెల్లడించారు. ఫోరెన్సిక్ బృందం ఆధారాలు సేకరించిన తర్వాత పూర్తి వివరాలు తెలుస్తాయని ఆయన పేర్కొన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరుగుతున్న తరుణంలో ఇలాంటి ఘటనలు వాహనదారుల్లో భద్రతపై ఆందోళన కలిగిస్తున్నాయి.

# నా సోదరిని అవమానిస్తే ఊరుకోను: తేజ్ ప్రతాప్ యాదవ్ వార్నింగ్

- లాలూ కుటుంబంలో బయటపడ్డ విభేదాలు
- రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు రోహిణి ఆచార్య ప్రకటన
- చెల్లి అవమానాన్ని సహించలేనన్న అన్న తేజ్ ప్రతాప్
- కుటుంబాన్ని టార్గెట్ చేస్తే పాతి పెడతానంటూ హెచ్చరిక
- సంకేతం ఇవ్వాలంటూ తండ్రి లాలూకు భావోద్వేగ పిలుపు
- ఆర్జేడీ ఓటమి తర్వాత మొదలైన అంతర్గత కలహాలు



బీహార్ రాజకీయాల్లో కీలకమైన ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబంలో విభేదాలు తారాస్థాయికి చేరాయి. లాలూ కుమార్తె రోహిణి ఆచార్య రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించడం కలకలం రేపింది. ఎన్నికల ఓటమిపై ప్రశ్నించినందుకు తనను అవమానించి, ఇంటి నుంచి గెంటేశారని ఆమె ఆరోపించారు. ఈ పరిణామంపై ఆమె సోదరుడు తేజ్ ప్రతాప్ యాదవ్ తీవ్రంగా స్పందించారు. తన సోదరిని అవమానించిన వారిని "గొయ్యి తీసి పాతి పెడతా" అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్జేడీ ఘోర పరాజయానికి గల కారణాలను ప్రశ్నించిన తర్వాత తనను తీవ్రంగా అవమానించారని రోహిణి ఆరోపించారు. తన తండ్రికి కిడ్నీ దానం చేసిన విషయాన్ని అడ్డం పెట్టుకుని, పార్టీ టికెట్ కోసమే అలా చేశానని ప్రచారం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తేజస్వీ యాదవ్ సన్నిహితుల ఆదేశాలతోనే ఇదంతా జరిగిందని ఆమె ఆరోపణలు చేశారు. ఈ ఘటనల తర్వాత రాజకీయాల నుంచి వైదొలగుతున్నట్లు ప్రకటించారు. సోదరి ఉదంతంపై తేజ్ ప్రతాప్ యాదవ్ తీవ్రంగా స్పందించారు. "నాకు జరిగిన అవమానాన్ని నేను భరించాను. కానీ నా సోదరికి జరిగిన అవమానాన్ని సహించలేను. మా కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకున్న ద్రోహులను బీహార్ ప్రజలు క్షమించరు" అని హెచ్చరించారు. ఈ క్రమంలో తన తండ్రి లాలూ యాదవ్‌కు భావోద్వేగ పిలుపునిచ్చారు. "నాన్నా, ఒక్క సంకేతం ఇవ్వండి చాలు. ఈ ద్రోహులను ప్రజలే ఖననం చేస్తారు. ఇది పార్టీల పోరాటం కాదు, కుటుంబ గౌరవం, ఆడబిడ్డల ఆత్మగౌరవం కోసం పోరాటం" అని పేర్కొన్నారు. ఈ కుటుంబ వివాదంపై ఇతర పార్టీలు స్పందించాయి. జేడీయూ దీన్ని "యాదవ్ ఇంట్లో మహాభారతం"గా అభివర్ణించగా, ఆర్జేడీ మాత్రం ఇది కుటుంబ అంతర్గత విషయమని పేర్కొంది. ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత యాదవ్ కుటుంబంలో మొదలైన ఈ అంతర్గత కలహాలు పార్టీ భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## తెలంగాణకు నాలుగో అద్భుతంగా ఆర్ఎఫ్‌సీ

రామ్ మోహన్ నాయుడు, మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. రమణ తదితర రాజకీయ, పరిశ్రమల, సినీ రంగానికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రామోజీ గ్రూప్ సంస్థలు తెలంగాణ గర్వకారణమని అభిప్రాయపడ్డారు. "హైదరాబాద్‌కు చారిత్రక చిహ్నాలైన చార్మినార్, గోల్కొండ కోటలతోపాటు ఆధునిక కాలంలో హైటెక్ సిటీ ఒక అద్భుతం. ఇప్పుడు వాటి సరసన రామోజీ ఫిల్మ్ సిటీ కూడా చేరింది" అని ఆయన పేర్కొన్నారు. రామోజీ ఆశయాలను కొనసాగిస్తూ ఈ అవార్డులను నిర్వహించిన కుటుంబ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. తెలుగు చిత్ర పరిశ్రమ అభివృద్ధిలో రామోజీ ఫిల్మ్ సిటీ కీలక పాత్ర పోషించిందని ముఖ్యమంత్రి అన్నారు. "ఒకప్పుడు నంది అవార్డులతో పరిమితమైన తెలుగు సినిమా, నేడు ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందడానికి ఇక్కడి సదుపాయాలు ఎంతో తోడ్పడ్డాయి" అని వివరించారు. ఈనాడు పత్రిక 50 ఏళ్ల ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ, రామోజీరావు తెలుగు ప్రజల జీవితంలో భాగమైపోయారని సీఎం వ్యాఖ్యానించారు. "ప్రతిరోజూ ఉదయం ఈనాడు చదవడం, రాత్రి ఈటీవీ వార్తలు చూడడం అనేవి అనేక కుటుంబాల అలవాటులు అయ్యాయి. రాజకీయవేత్తలకే ఇది ఒక నిత్యకృత్యంగా మారింది" అని తెలిపారు. తనకూడా ఈనాడు, ఈటీవీ అనేవి రోజువారీ జీవితంలో ఒక అసంపూర్తి అయ్యాయని వ్యక్తిగతంగా పంచుకున్నారు. రామోజీరావు ప్రతిరోజూ 18 గంటలు శ్రమించి ప్రతి రంగంలో అగ్రస్థానాన్ని సాధించారని, ఆయన కృషి అనేక మందికి శ్రద్ధ, కట్టుబాటు, నిబద్ధతకు ఆదర్శమని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు.

## బిసి హక్కులెదురైతే రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం

అన్ని రాజకీయ బృందాలను కలిపి ఢిల్లీ వెళ్లాలని, దీనికి సంబంధించిన తీర్మానాన్ని కేబినెట్ వెంటనే ఆమోదించాల్సిన అవసరం ఉందని బిసి జెఎసి వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ అభిప్రాయపడ్డారు. అష్టదిక పోరాట ప్రణాళికలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం "రన్ ఫర్ సోషల్ జస్టిస్"ను విస్తృతంగా నిర్వహించారు. బషీర్బాగ్‌లోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ప్రారంభమైన రన్, లోయర్ ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ముగిసింది. ఈ యాత్రలో అనేకమంది బిసి ఉద్యమకారులు పాల్గొని న్యాయ హక్కుల కోసం అంకితభావాన్ని వ్యక్తంచేశారు.

## ఈరోజు మంత్రివర్గ సమావేశం... కీలక నిర్ణయాలపై దృష్టి

42 శాతం కోటాను అమలు చేయడం క్లిష్టంగా మారడంతో రాజకీయ క్యాడర్ల ఆధారంగా ఆ శాతాన్ని ఇవ్వాలన్న ఆలోచన ముందుకు వచ్చింది. అయితే ఈ విషయంపై మంత్రులు విస్తృతంగా చర్చించిన అనంతరం తుది అభిప్రాయాన్ని ప్రకటించే అవకాశం ఉందని తెలిసింది. ఎన్నికల నిర్వహణలో ముందుకు ఎలా సాగాలన్న దానిపై న్యాయనిపుణుల సూచనలు కూడా తీసుకోవాలని సిఎం భావిస్తున్నారు. సమావేశం ఎజెండాను ముందుగానే అందుబాటులో ఉంచాలని సిఎస్ రామకృష్ణారావు సంబంధిత విభాగాల ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. స్థానిక సంస్థల పోలింగ్‌లో బిసిలకు 42 శాతం కోటా కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీఓపై హైకోర్టు స్టే ఇవ్వడంతో నవంబర్‌లో జరగాల్సిన ఎంపిటిసి, జెడ్పీటిసి ఎన్నికలు వాయిదా పడిన విషయం తెలిసిందే.

## హిందువులు ఓటు బ్యాంకుగా మారాలని బండి సంజయ్ పిలుపు

**జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితంపై కీలక వ్యాఖ్యలు**

**మతం మారినవారు తిరిగి హిందూ ధర్మంలోకి రావాలని విజ్ఞప్తి**

రాష్ట్రంలోని హిందువులంతా ఏకతాటిపైకి వచ్చి ఓటు బ్యాంకుగా మారాలని కేంద్రమంత్రి బండి సంజయ్ పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితం తర్వాత హిందువుల్లో కసి పెరిగిందని, ఇకనైనా మేల్కొని ఐక్యత చాటాలని ఆయన అన్నారు. కూకట్‌పల్లిలో నిర్వహించిన కాపు కులస్తుల కార్తిక వన భోజనాల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్‌లో ముస్లింలకు కొమ్ముకాసే దుస్థితి ఏర్పడిందని విమర్శించారు. మతం మార్చుకోవడం అంటే దేవుళ్లను మోసం చేయడమేనని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఇతర మతాల్లోకి వెళ్లిన వారంతా 'ఘర్ వాపసీ' ద్వారా తిరిగి హిందూ ధర్మంలోకి రావాలని కోరారు. అలా తిరిగి వచ్చేవారి కోసం హిందూ ధర్మ రక్షణ ద్వారాలు ఎప్పుడూ తెరిచే ఉంటాయని హామీ ఇచ్చారు. హిందువుగా పుట్టడం గర్వకారణమని, హిందూ సనాతన ధర్మం ఎంతో గొప్పదని బండి సంజయ్ తెలిపారు. పవన్ కల్యాణ్ సనాతన ధర్మంపై చేస్తున్న ప్రచారం వల్ల ఇతర మతాల్లో చేరిన హిందువుల్లో పునరాలోచన మొదలైందన్నారు. మోసపోయి ఇతర మతాల్లోకి వెళ్లిన వారిని ఆదుకునే బాధ్యత తనదని భరోసా ఇచ్చారు. కులాలు తమ సామాజికవర్గ సంక్షేమం కోసం పనిచేస్తూనే, హిందూ ధర్మ పరిరక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు. హిందూ సనాతన ధర్మ రక్షణే తన జీవిత లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

## ఐబొమ్మ, బప్పంటీవీ బంద్

ఏడు రోజుల కస్టడీ కోరుతూ పోలీసులు పిటిషన్ సమర్పించారు. అతడిని అదనంగా ప్రశ్నిస్తే నెట్‌వర్క్ వెనుక ఉన్న ఇతర వ్యక్తుల వివరాలు బయటపడే అవకాశం ఉందని దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. రవిపై నమోదైన నేరాల తీవ్రత వల్ల త్వరగా బెయిల్ వచ్చే అవకాశం కూడా కనిపించడం లేదు. విశాఖపట్నం ప్రాంతానికి చెందిన ఇమ్మడి రవి, తన ఇంటిపేరులోని తొలి అక్షరం 'ఐ'ని తీసుకుని ఐబొమ్మ పేరిట వెబ్‌సైట్ ప్రారంభించాడు. ముంబైలో ఎంబీఏ పూర్తి చేసిన అతడు ఐటీ రంగంలో రెండు సంస్థలకు సీఈవోగా పనిచేశాడు. అనంతరం ఉద్యోగం మానేసి అక్రమ మార్గంలోకి అడుగుపెట్టాడు. హైదరాబాద్‌కు చెందిన యువతిని ప్రేమించి పెళ్లి చేసుకున్న రవి, ఐదేళ్లకు విడాకులు పొందాడు. కుటుంబం నుండి దూరంగా ఉండే సమయంలోనే ఐబొమ్మ కార్యకలాపాలను గోప్యంగా ప్రారంభించాడు. కొత్త సినిమాలు విడుదలైన రోజునే థియేటర్లలో రహస్యంగా చిత్రీకరించి అప్‌లోడ్ చేయించడం అతడి పద్ధతి. ఓటీటీలో వచ్చిన సినిమాలు కూడా హెచ్‌డీగా చేరేవి. ఈ చర్యల వల్ల నిర్మాతలు, ఓటీటీ ప్లాట్‌ఫార్ములు భారీ నష్టాన్ని ఎదుర్కొన్నారు. పోలీసులు నిఘా కొనసాగించడంతో, తెలివిగా 'బప్పం టీవీ' అనే కొత్త వేదికను కూడా ప్రారంభించి అదే పని కొనసాగించాడు. ఐబొమ్మ నిర్వాహకులను పట్టుకుంటామని మాజీ సీపీ ఆనంద్ చేసిన ప్రకటన తర్వాత కేసు మరింత ఉత్కంఠను సంతరించుకుంది. చివరకు నెదర్లాండ్స్ నుంచి తిరిగి వచ్చిన రవిని కూకట్‌పల్లిలోని అతడి నివాసంలో అరెస్టు చేశారు. రవి తరచూ సందర్శించే రెయిన్‌బో విస్టా-ఫేజ్ 2 ఫ్లాట్ విషయాన్ని కూడా పోలీసులు గుర్తించారు.

**"ఎందుకు ఇలా చేశాడో తెలియదు"ం రవి తండ్రి**

ఇమ్మడి రవి తండ్రి అప్పారావు, విశాఖపట్నంలో విలేకరులతో మాట్లాడుతూ, కుమారుడు పైరసీ మార్గంలో ఎందుకు నడిచాడో కుటుంబానికి తెలియదని చెప్పారు. తాము సూచించిన పెళ్లిని అంగీకరించకపోవడం, తరువాత హైదరాబాద్ యువతితో వివాహం, చివరకు విడాకులు ం ఇవన్నీ జరిగిన తర్వాత రవి పూర్తిగా దూరమైపోయాడని తెలిపారు. ఈ కేసును చట్టం ప్రకారం పోలీసులు చూడడమే మంచిదని వ్యాఖ్యానించారు.

మేకార్తి దినపత్రిక

19-11-2025

# కాంగ్రెస్ ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి.

- నీరా తాటి ఈత ఉత్పత్తులను ప్రోత్సహించుటకు పరిశ్రమలు ఏర్పాటు చేయాలి.
- తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిది గోపి.

**మేకార్తి దినపత్రిక నవంబర్ 18 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**

తెలంగాణ రాష్ట్రంలో కల్లుగీత కార్మికులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కల్లుగీత వృత్తిలో నూతన తరం నూతన వరవడి రావడానికి తాటి ఈత ఉత్పత్తులను ప్రోత్సహించి గౌడ నిరుద్యోగ యువతకు మహిళలకు కార్మికులకు ఉపాధి కల్పించాలని వీరి కోసం నీరా పరిశ్రమలను జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిది గోపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ కల్లగీత తెలంగాణ కల్లగీత కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా మహాసభ చేర్యాలలోని షాదిఖానా లో సంఘం జిల్లా అధ్యక్షులు కోహెడ కొమురయ్య గౌడ్ అధ్యక్షతన జరిగింది.దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన బూడిది గోపి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలకులు కల్లుగీత వృత్తిని నిర్లక్ష్యం చేశారని తెలిపారు.2003 శాసనసభ సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గీత కార్మికులకు అనేక వాగ్దానాలు చేసిందని గడిచిన ఈ రెండు సంవత్సరాల కాలంలో ఒక్క హామీ కూడా అమలు చేయలేదని విమర్శించారు.ముఖ్యంగా పెన్షన్ 2000 నుండి 4000 పెంచుతామన్నారు.తాటి ప్రమాదంలో మరణించిన,శాశ్వత వికలాంగులైన గీత కార్మికులకు ఇచ్చే ఎక్స్గ్రేషియో ఐదు లక్షల నుండి 10 లక్షలకు పెంచుతామన్నారు.విచ్చలవిడిగా ఉన్న బెల్ట్ షాపులను రద్దు చేసి కల్లు అమ్మకాలు జరిగే విధంగా వృత్తిలో లాభసాటిగా ఉండే విధంగా చూస్తామన్నారు.నీరా తాటి ఉత్పత్తులను ప్రోత్సహించి కల్లగీతలోకి కొత్త తరం వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు.కల్లుకు మార్కెట్ సౌకర్యం కలిపే కల్పించే విధమైన చర్యలు చేపడతామని చెప్పారు. పెండింగ్ లో ఉన్న ఎక్సిగ్రేషియో డబ్బులు విడుదల చేస్తామన్నారు.కానీ రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 13 కోట్ల రూపాయలు పెండింగ్లో ఉండి ఎక్స్గ్రేషియో బాధిత కుటుంబాలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈరెండు సంవత్సరాల కాలంలో గీత కార్మికుల సంక్షేమానికి ఒక్క రూపాయి కూడా కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఖర్చు పెట్టకపోవడం దారుణమని అన్నారు. పూర్తి చేస్తున్న గీత కార్మికులందరికీ వెంటనే సేఫ్టీ రక్షణ కిట్లు ఇవ్వాలని కల్లు గీత కార్మికుల సంక్షేమం సామాజిక భద్రత కోసం ఐదు వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించి భవిష్యత్తులో పోరాటాలు ఉద్యమాలు నిర్వహించడం కోసం ఈనెల 28,29,30 తేదీలలో సూర్యపేట పట్టణంలో నాలుగవ రాష్ట్ర మహాసభలు నిర్వహించబోతున్నామని 28వ తేదీన జరిగే గీతన్న రణభేరి భారీ బహిరంగ సభకు సిద్దిపేట జిల్లా కల్లుగీత కార్మికులు కదిలి రావాలని



ఆయన పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కోహెడ కొమురయ్య,బండకింది అరుణ్, రాష్ట్ర కమిటి సభ్యులు అనగొని నర్సింలు, పచ్చిమట్ల రవీందర్, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు పోతుగంటి లింగం,ఆకుల కనకయ్య, పల్లిపాటి కనక గౌడ్ ,కోల సత్తయ్య, రణం వెంకటేశ్వర్లు,మంద శ్రీనివాస్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ హన్మండ్ల కాడి నవీన్ ,వివిధ గ్రామాల సొసైటీ అధ్యక్షులు టి ఎఫ్ టి బాద్యులు కొయ్యడ బాలయ్య, అంబాల బుచ్చిరాములు, బందారం కనకబ్రం,గుడాల గణేష్,కొయ్యడ మల్లేశం,సుంకరి నర్సయ్య, తాళ్ళపల్లి కనకయ్య, నాచగొని శ్రీనివాస్, ఆకుల ప్రదీప్, గొల్లపల్లి చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేటలో ఇల్లు దగ్ధంతో భారీ ఆస్తి నష్టం

**మేకార్తి దినపత్రిక నవంబర్ 18 ఎల్లారెడ్డిపేట**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేటలో మండల కేంద్రంలో ఓ ఇల్లు ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతి కాగా రూ.5లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని స్థానికులు, ఆ ఇంట్లోని వ్యక్తి తెలిపాడు. గాంధీ ఏరియాలో అవుసుల రమేష్ ఇంట్లో మధురాల నర్సింలు అద్దెకుంటున్నాడు. నర్సింలు ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లాడు. ప్రమాదవశత్తు ఇంటికి మంటలు అంటుకొని ఇంట్లోని సామగ్రితో పాటు బీరువాలోని బట్టలు, బంగారం, నగదు కాలిపోయాయి.ఫైర్ సిబ్బందికి స్థానికులు సమాచారం అందించడంతో రంగంలోకి దిగిన ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేశారు...

# అధిక వడ్డీలు వసూలు చేస్తున్న వ్యక్తి అరెస్టు.

- 9 ద్విచక్ర వాహనాలు, 4 ఆటోలు స్వాధీనం.

**మేకార్తి దినపత్రిక నవంబర్ 18 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**




అమాయక ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకొని, వారి యొక్క వాహనాలను తాకట్టు పెట్టుకుని అధిక వడ్డీలకు అప్పులు ఇస్తూ, అక్రమంగా అధిక లాభాలు గడిస్తున్న ఒక వ్యక్తిపై అందిన ఫిర్యాదు మేరకు సిద్దిపేట టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.నిందితుడి వివరాలు: కిర్ని అనిల్ కుమార్, తండ్రి సోమయ్య, నివాసం రాంనగర్, సిద్దిపేట. సిద్దిపేట టూ టౌన్ ఇన్స్పెక్టర్ బి. ఉపేందర్ తన సిబ్బందితో కలిసి రాంనగర్ లో అనిల్ కుమార్ను అరెస్టు చేయడం జరిగినది.సిద్దిపేట జిల్లా పరిధిలో ఎవరైనా ఇలాంటి అక్రమ వడ్డీ వ్యాపారాలకు పాల్పడితే, ప్రజలు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా టూ టౌన్ ఇన్స్పెక్టర్ బి. ఉపేందర్ తెలియజేశారు.

# అక్రమంగా గంజాయి తరలిస్తున్న నిందుతుల అరెస్ట్ రిమాండ్ కి తరలింపు.

- నిందితుల వద్ద 150గ్రాముల గంజాయి సీజ్
- అక్రమంగా గంజాయి సేవించిన,విక్రయించిన,కలిగి ఉన్న కఠిన చర్యలు తప్పవు
- ఎల్లారెడ్డిపేట సీఐ బి. శ్రీనివాస్ గౌడ్

**మేకార్తి దినపత్రిక నవంబర్ 18 సిరిసిల్ల ప్రతినిధి**

గంజాయి నిందుతుల వివరాలు

1.మంద ప్రశాంత్ తండ్రి నారాయణ, వయస్సు 31 సంవత్సరాలు, కులం మున్నూరు కాపు నివాసం ఎల్లారెడ్డిపేట 2.బుర్కా సాయిరాజ్ తండ్రి బాబు వయస్సు 20 సంవత్సరాలు కులం ఎస్సీ మాల నివాసం నారాయణపూర్ ప్రస్తుతం ఎల్లారెడ్డిపేట 3.గణగోని అరవిందు తండ్రి బాలకిషన్ వయసు 26 సంవత్సరాలు కులం గౌడ్ నివాసం ఎల్లారెడ్డిపేట.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఈ ముగ్గురు కరీంనగర్ జిల్లాలో గుర్తు తెలియని వ్యక్తుల వద్ద గంజాయి కొనుగోలు చేసి కొంతవారు తాగి కొంత గంజాయిని ఎల్లారెడ్డిపేట చుట్టుపక్కల గ్రామాల్లో అమ్ముతూ, నిన్నటి రోజున ఎల్లారెడ్డిపేట గ్రామ శివారులోని ధూమాల బ్రిడ్జి వద్ద




గంజాయి అమ్మడానికి వస్తున్నారని సమాచారంతో వారిని పట్టుకుని వారి వద్ద 150 గ్రాముల గంజాయిని సీజ్ చేసి పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి ఎల్లారెడ్డిపేట ఎస్సై కె .రాహుల్ రెడ్డి కేసు నమోదు చేయగా ఎల్లారెడ్డిపేట సిఐ బి. శ్రీనివాస్ గౌడ్ ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ సిరిసిల్ల ముందు హాజరుపరచగా మెజిస్ట్రేట్ రిమాండ్కు పంపించినారు. జిల్లాలో గంజాయికి సంబంధించిన సమాచారం సబంధిత పోలీస్ వారికి, డయల్ 100 కి సమాచారం అందించి గంజాయి రహిత మండలంగా మార్చడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని సిఐబి శ్రీనివాస్ గౌడ్ మరియు ఎస్సై కి రాహుల్ రెడ్డి కోరారు.

# ఎస్సీ వసతి గృహాల విద్యార్థుల వస్తువులు, పరికరాలకు టెండర్లు

- ఖరారు చేసిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**మేకార్తి దినపత్రిక,నవంబర్ 18, సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**



జిల్లాలోని ఎస్సీ వసతి గృహాల్లో ఉన్న విద్యార్థులకు అందించేందుకు వస్తువులు, పరికరాల కోసం టెండర్లు పిలువగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమక్షంలో మంగళవారం ఓపెన్ చేశారు. విద్యార్థులకు అందించేందుకు జామెట్రీ బాక్స్, స్కేల్, వరల్డ్ మ్యాప్, వాటర్ బాటిల్, ఆల్ ఇన్ వన్ బుక్స్, స్టడీ చైర్, దుప్పట్లు, మెత్తలు, సీసీ కెమెరాలు, రగ్గులు, మొదలైన వస్తువుల కోసం టెండర్లు ఆహ్వానించి, అట్టి దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా వస్తువుల నాణ్యతను పరిశీలించి, వాటి ధరను ఫైనల్ చేశారు. వారంలోగా ఆయా వస్తువులు అందించాలని, వాటి నాణ్యతను పరిశీలించి తీసుకోవాలని ఆదేశించారు.సమావేశంలో జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి, జిల్లా పశు వైద్యాధికారి రవీందర్ రెడ్డి, నాణ్యత కమిటీ సభ్యులు హనుమంతు, స్వప్న, ఏ ఎస్ డబ్ల్యూఓ విజయలక్ష్మి, హెచ్డబ్ల్యూఓలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- పరికరాలను పూర్తిస్థాయిలో వినియోగించాలి
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్
- వేములవాడ ఏరియా ఆసుపత్రికి సీఎస్ఆర్ కింద కోటి 80 లక్షలు విలువైన పరికరాలు అందజేత, ప్రారంభం
- హాజరైన ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**మేకార్తి దినపత్రిక నవంబర్ 18 వేములవాడ,**



వైద్యులు రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సూచించారు. సీఎస్ఆర్ కింద వేములవాడ ఏరియా ఆసుపత్రికి అందించిన రూ. కోటి 80 లక్షల విలువైన వైద్య పరికరాలను మంగళవారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆపరేషన్ థియేటర్, ఇతర విభాగాల్లో ఏర్పాటు చేసిన పరికరాలను పరిశీలించి, వాటి వినియోగం పై అడిగి తెలుసుకున్నారు.అనంతరం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి మాట్లాడారు. ప్రజలకు ప్రభుత్వ దవాఖానలో మెరుగైన వైద్య సేవలు అందించాలని ఉద్దేశ్యంతో సీఎస్ఆర్ కింద కోటి 80 లక్షల రూపాయల విలువైన వైద్య పరికరాలను అందించామని తెలిపారు. వైద్యులు ఆయా పరికరాలను పూర్తిస్థాయిలో వినియోగించాలని ఆదేశించారు. ప్రజలు ఆయా సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టులను భర్తీ చేయాలని ఆదేశించారు.ఈసీజీ మిషన్లు, మల్టీ మానిటర్, ఆటో క్లేవ్ లార్జ్, డైతీర్మి మిషన్, డబుల్ డోర్ ఓటిలైట్, అనస్థీషియా వర్క్ స్టేషన్, ఫెటల్ మానిటర్ సీటీజీ, ఈఎన్టీ సర్జికల్ మైక్రో స్కోప్, మార్చురీ క్యాబినెట్ ఫోర్ బాడీ, జనరల్ సర్జరీ ఓటి టేబుల్, ఎమర్జెన్సీ రికవరీ ట్రోలీ, చైర్ త్రీ సీటర్, ఈఎన్ టీ హెడ్ లైట్, సిరంజీ పంప్ యూనిట్, క్లినికల్ సక్షన్ ఆపరాటస్ పరికరాలు అందుబాటులోకి

వచ్చాయి.కార్యక్రమంలో ఆర్డీఓ రాధాభాయ్, తహసిల్దార్ విజయ్ ప్రకాశ్ రావు, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పెంచలయ్య, జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ నిధులతో బోరు మంజూరు



**మేకార్తి దినపత్రిక నవంబర్ 18 ముస్తాబాద్**

ముస్తాబాద్ పట్టణ కేంద్రంలో పోతుగల్ రోడ్ లో గల స్థానిక జంగమయ్య శివాలయం ఆలయం దగ్గర గౌరవ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ నిధులతో మంజూరైన బోర్ మోటర్ వేయించడం జరిగింది ఈ సందర్భంగా జంగమయ్య శివాలయ కమిటీ సభ్యులు కేంద్రమంత్రి బండి సంజయ్ కి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు క్రాంతి కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మట్టా వెంకటేశ్వర రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ, చిట్నీని శ్రీనివాస్ రావు మీసా శంకర్, మాజీ ఎంపీటీసీ కమిటీకారి పద్మ, బుర్ర శ్రీనివాస్, వరి వెంకటేష్ మరియు ఆలయ చైర్మన్ కొండ యాదగిరి,వైస్ చైర్మన్ బండి శ్రీనివాస్, అవధూత శేఖర్ మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఓటు చోరీ నిరసన తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్

- కార్యక్రమానికి హాజరైన వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్

**మేకార్తి దినపత్రిక నవంబర్ 18 ప్రతినిధి**

రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు హైదరాబాద్ గాంధీ భవన్ వద్ద ఓట్ చోరీ కి నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఎన్నికల ప్రక్రియలో జరుగుతున్నట్లు ఆరోపణలు ఎదురవుతున్న “ఓటు చోరీ”, ఓటరు జాబితాలలో అవకతవకలు, ప్రజాస్వామ్య నిష్పక్షపాతంపై సందేహాలను ప్రస్తావిస్తూ యువజన కాంగ్రెస్ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నేషనల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఉదయ్ భాను చిబ్ తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర రవాణా %ు% బీసీ సంక్షేమ శాఖ మంత్రిలు పొన్నం ప్రభాకర్ రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇన్చార్జులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాత నవీన్ మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా, బిజెపి పార్టీ నరేంద్ర మోడీ ఎలక్షన్ కమిషన్ తో పొత్తు పెట్టుకుని ప్రతి రాష్ట్రంలో దొంగ ఓట్ల సృష్టించి గెలవడం సరైన పద్ధతి కాదని విమర్శించారు, ఎలక్షన్ కమిషన్ బిజెపి పార్టీతో పొత్తు పెట్టుకుని ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడితే రానున్న రోజులలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రంలో ఉన్నటువంటి దొంగ ఓట్లను గుర్తించి రానున్న రోజులలో రాష్ట్రంలో కూడా బహిర్గతం చేస్తామని హెచ్చరించారు, ఈ నిరసనను అడ్డుకొని పోలీసులు అరెస్టు చేసి స్థానిక నాంపల్లి పోలీస్ స్టేషన్కు యూత్ కాంగ్రెస్ నాయకులు తరలించడం జరిగింది



## గ్యాస్ సిలిండర్ పేలి ఆరుగురికి
# తీవ్ర గాయాలు ఇల్లు దగ్ధం

మేకార్తి దినపత్రిక నవంబర్ 18 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



గ్యాస్ సిలిండర్ పేలి కుటుంబ సభ్యుల ఆరుగురికి తీవ్ర గాయాలై ఇల్లు దగ్ధమైన సంఘటన సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలో తెల్లవారుజామున చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన శెట్టె భాస్కర్ గ్యాస్ ముట్టించగా లీకై ఒక్కసారిగా పెద్ద శబ్దంతో పేలింది. ఇంట్లో ఉన్న భాస్కర్ తో సహా తండ్రి అయ్యిల్లం, భార్య కావ్య, కుమార్తెలు ప్రణవి, కృతిక, హర్షిని లకు తీవ్ర గాయాలు అయ్యాయి. మంటలు చెలరేగుతూ ఇల్లు దగ్ధమైంది. స్థానికులు మంటలు ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు. క్షతగాత్రులను 108 అంబులెన్స్ ద్వారా చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం సిద్దిపేట ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లారు. సంఘటన స్థలానికి చేర్యాల సీఐ లక్కేపురం శ్రీను, ఎస్ఐ వేముల నవీన్ చేరుకొని పరిశీలించారు. ఈ సంఘటనపై జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు, ప్రభుత్వం స్పందించి ఆ కుటుంబాన్ని ఆదుకొని, చేర్యాలలో అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆకునూరు గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు.

## ఐక్యత మార్చ్ పాదయాత్రలో పాల్గొన్న బిజెపి నాయకులు



మేకార్తి దినపత్రిక, నవంబర్ 18, సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి ఉత్సవంలో భాగంగా సిరిసిల్లలో బతుకమ్మ ఘాట్ నుండి నిర్వహించిన ఐక్యత మార్చిలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ తో కలిసి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోడె రమేష్ దేవసాని కృష్ణ పత్తి స్వామి శ్రీనివాస చారి, బిజెపి నాయకులు పాల్గొన్నారు

## మానవత్వం చాటుకున్న మాజీ సర్పంచ్

మేకార్తి దినపత్రిక, నవంబర్ 18, సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో స్మశాన వాటిక ఆవరణంలో కూరుకుపోయిన రహదారి మరియు చెట్ల పొదలు జెసిబి సహాయంతో శుభ్రం చేయించినారు ఇటీవల అధిక వర్షాలు కురవడంతో స్మశాన వాటికకు రహదారి ఇబ్బందిగా ఉండెను అటు పోవడానికి ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారు దీనిని చూసిన మాజీ సర్పంచ్ అక్క పెల్లి బాలయ్య మనసు చలించి వెంటనే జెసిబి సాయంతో ఆ ప్రాంతాన్ని శుభ్రపరచి మానవత్వం చాటుకున్నారు

## 1000 కోట్లతో.. మన వారణాసి పేరుతో.. మన రామాయణ ఘట్టం తో.. మన రాముని చూపిస్తూ..




మేకార్తి దినపత్రిక, నవంబర్ 18,

కథానాయకునికి రుద్ర అని పేరు పెట్టి, మన ధర్మం కోసం.. ఒక నాస్తికునితో సినిమా తీయించి.. 150 దేశాల్లో రిలీజ్ చేపించడమే.. దైవత్వం.......ఎంత నాస్తికుడు అయిన చివరికి దైవత్వాన్ని ఒప్పుకోవాల్సిందే..... నమ్మాల్సిందే...??

## బద్ది పోచమ్మ అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు

మేకార్తి దినపత్రిక నవంబర్ 18 వేములవాడ



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి అనుబంధ దేవాలయమైన బద్ది పోచమ్మ ఆలయం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. ఆనవాయితీ ప్రకారం సోమవారం తమ ఇష్టదైవమైన రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న వేలాది మంది భక్తులు మంగళవారం బద్ది పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు తెల్లవారుజామునే భక్తిశ్రద్ధలతో నైవేద్యం వండి బోనం తయారుచేసి ఊరేగింపుగా ఆలయం వద్దకు చేరుకున్నారు. బద్ది పోచమ్మ అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భారీ సంఖ్యలో జనం తరలి రావడంతో క్యూ లైన్లు కిక్కిరిసిపోయాయి. అమ్మవారి దర్శనానికి సుమారు రెండు గంటలకు పైగా సమయం పట్టింది.

# ఏఐఎస్ఎఫ్ జిల్లా మహా సభల కరపత్రాల ఆవిష్కరణ

**– వేములవాడలో జరుగు ఏఐఎస్ఎఫ్ 4వ జిల్లా మహా సభలను విజయవంతం చెయ్యండి.**

**– ఏఐఎస్ఎఫ్, ఎస్టియు జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు, కుర్ర రాకేష్, మంద అనిల్ కుమార్, రేవోజు సదానందం,మొగిలి లక్ష్మణ్**

మేకార్తి దినపత్రిక నవంబర్ 18 సిరిసిల్ల ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏఐఎస్ఎఫ్ 4 జిల్లా మహాసభలు వేములవాడ పట్టణ కేంద్రంలో డిసెంబర్ 03,04 తేదీలలో జరుగు కరపత్రం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ , ఎస్ టి యు అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ...ఏఐఎస్ఎఫ్ అఖిల భారత విద్యార్థి సమైక్య 1936 ఆగస్టు 12 తేదీన ఉత్తరప్రదేశ్లోని లక్నో లో ఆవిర్భవించి బ్రిటిష్ పరాయి పాలకుల బానిస చేరానుండి మాతృభూమి విముక్తికై విరుచుట స్వాతంత్ర దినోత్సవం స్వాతంత్ర మా జన్మ హక్కు అని ప్రాణాలు బలిదానం చేసిన ఘనమైన చరిత్ర కలిగిన ఏకైక విప్లవ విద్యార్థి సంఘం దేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అన్నారు జిల్లా కేంద్రంలో విద్యార్థుల సమస్యలపై నిరంతరం అలుపెరుగని పోరాటాలు చేస్తూనే ప్రభుత్వ విద్య పరిరక్షణలో పనిచేస్తున్నటువంటి ఏకైక సంఘం ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం కావున విద్యార్థులు,మేధావులు,ఉపాధ్యాయులు అందరూ సహకరించాలన్నారు. భవిష్యత్తులో విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వాలపై ఒత్తిడిని తీసుకురావడానికి ఈ జిల్లా మహాసభ నూతన కార్యచరణ రూపొందించుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు టౌన్ అధ్యక్షులు బాధ గోపి మరియు గౌరవేణి రాజయ్య, దేవిద్సన్ ,అజయ్ ,ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెల ఆధిత్య నాయకులు పందుల అనిల్, శివసాయి, మనోజ్, నవీన్ పాల్గొన్నారు.

# టిఆర్టిఎఫ్ 80వసంతాల విద్యాసదస్సు పోస్టర్ ఆవిష్కరణ

**– టిఆర్టిఎఫ్ 80 వసంతాల రాష్ట్ర విద్యా సదస్సును విజయవంతం చేయండి**

**– టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్**

మేకార్తి దినపత్రిక నవంబర్ 18 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యల సేకరణలో భాగంగా జడ్.పి.హెచ్.ఎస్ మర్రిమడ్ల పాఠశాలను టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ సందర్శించడం జరిగింది.
అనంతరం టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో 21వ తేదీన హైదరాబాద్ లో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ 80వసంతాల అభ్యుదయోత్సవ వేడుకల విద్యాసదస్సు పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ... నాటి నుండి నేటి వరకు ఉపాధ్యాయుల హక్కుల కొరకు విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉద్యమిస్తూ 80 సంవత్సరాలు గడిచిన సందర్భంగా డిసెంబర్ 21వ తేదీన హైదరాబాద్ లో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ 80వసంతాల అభ్యుదయోత్సవ వేడుకల విద్యాసదస్సుకు ఉద్యోగ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై తెలంగాణ రాష్ట్రం టీచర్ ఫెడరేషన్ 80 వసంతాలు రాష్ట్ర సదస్సు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టిఆర్టిఎఫ్) 1944 లో స్వాతంత్ర పూర్వం నిజాం నిరంకుశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడానికి ఏర్పడిన ఏర్పడిన సంఘమన్నారు. మొదట ఏపీటిఎఫ్ ఏర్పడిన సంఘం, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత టిఆర్టిఎఫ్ గా అవతరించిందన్నారునాటి నుంచి నేటి వరకు ఉద్యోగ, ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పట్ల ఉద్యమిస్తున్న సంఘం అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు విక్కుర్తి హనుమాన్లు గౌడ్, గోలి రాధ కిషన్,ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షుడు పులి ప్రవీణ్ కుమార్, కొనారావుపేట మండల అధ్యక్షుడు గాజెంగి విష్ణు, టిఆర్టిఎఫ్ నాయకులు భూక్యా సతీష్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యాయులు టి. భాస్కర్, డి రవి, శాంత కుమారి, ఇస్రాత్ బేగం, జి. బాబు తదితరులు పాల్గొన్నారు

# కేబినెట్లో డిసెంబర్లో పంచాయతీ ఎన్నికలు జరుపుటకు తీసుకున్న నిర్ణయాన్ని విరమించుకోవాలి,

**– లేదంటే బీసీల ఉద్యమం ఉవ్వెత్తున ఎగసి పడుతుంది!**

**– జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో విజయం సాధించిన నేపథ్యంలో పార్టీ పర రిజర్వేషన్లతో ఎన్నికలు జరపాలన్న నిర్ణయం మోసపూరితము!**

**– ఒకవేళ మాట తప్పి ఎన్నికలు జరిపితే,ప్రభుత్వం డిసెంబర్ 1 నుండి 9 వరకు చేపట్టనున్న ప్రజాపాలన వేడుకల్లో బీసీల నిరసన తప్పదు!**

**– రాజ్యాంగ బద్దంగా,చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన తదుపరే స్థానిక ఎన్నికలు జరపాలని డిమాండ్!పార్టీ పరంగా అంటే ఉద్యమం తప్పదు!**

**– నాటి ప్రధాని పీవి.నరసింహారావు హయాంలో జయలలిత డిల్లీలో మఖాం వేసి రాజ్యాంగ బద్దంగా షెడ్యూల్ 9 లో చేర్పించి,9 ఏండ్ల తదుపరి ఎన్నికలు జరిపారు!**




మేకార్తి దినపత్రిక నవంబర్ 18 ప్రతినిధి

డిసెంబర్ 1 నుండి జరిగే పార్లమెంట్లో బీసీ బిల్లుల ఆమోధంకై రాష్ట్ర ఎంపీలు ఒత్తిడి తేవాలి!లేదా రాజీనామాలకు సిద్ధపడాలి! రిజర్వేషన్ల అమల్లో సిఎం మాట తప్పద్దు!మడిమే తింపద్దు!బీసీలం మేమెంతో మాకంత వాటా–కోటా ఇవ్వాల్సిందే!! పొలాస నరేందర్ జిల్లా అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్–ఉత్తర తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్లో పంచాయతీ ఎన్నికలను పార్టీ పరంగా రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహించుటకు నిన్నటి రోజున జరిగిన కేబినెట్లో తీసుకున్న నిర్ణయాన్ని బీసీ సాధికారిత సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తూ,ఈ రోజు ఉదయం వేములవాడ బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సమావేశంలో పొలాస నరేందర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ,బీసీలకు రాజ్యాంగ బద్ధంగా, చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ స్థానిక ఎన్నికలు జరిపిస్తామని,కేంద్రం మెడలు వంచైన బీసీ రిజర్వేషన్లను సాధించి తీరుతామని పదే, పదే పలు ప్రసంగాల్లో ఘంటా పతంగా స్పష్టం చేసిన సిఎం రేవంత్ రెడ్డి గారు మాట తప్పి,పార్టీ పర రిజర్వేషన్లతో ఎన్నికలు జరుపాలని కేబినెట్లో నిర్ణయం తీసుకోవడం బీసీలను మోసం చేసినట్లు అగునని నరేందర్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయం సాధించగానే మాటతప్పి పార్టీ పర రిజర్వేషన్లతో ఎన్నికలు జరిపిస్తామనడం ఎంతవరకు సమంజసమని,పార్టీ పరంగా ఎన్నికలు జరపాలన్న ఆలోచన విరమించుకోవాలని,లేదంటే ఎన్నికల్లో బొక్కబోర్ల పడడం ఖాయమని,డిసెంబర్ 1 నుండి 9 వరకు ప్రభుత్వం చేపట్టనున్న ప్రజాపాలన వేడుకల్లో బీసీల నిరసన తప్పదని,బీసీ రిజర్వేషన్ల బిల్లుల అమలు జరిగేంత వరకు తమిళనాడు తరహాలో ఎన్నికలు జరపవద్దని,కేంద్రం పై ఒత్తిడి పెంచి,పార్లమెంటును స్తంభింప జేసి,ఢిల్లీని ధిగ్భంధించి రాజ్యాంగ బద్దంగా, చట్టబద్ధంగా, శాస్త్రీయంగా రిజర్వేషన్లను సాధించి,షెడ్యూల్ 9 లో చేర్పించి ఎన్నికలు జరిపి ఇచ్చిన మాట నిలుపుకొని బీసీలకు న్యాయం చేయాలని సిఎం రేవంత్ గారిని నరేందర్ కోరారు. సమావేశంలో జిల్లా బీసీ సాధికారిత సంఘం నేతలు చింతలకోటి రామస్వామి గౌడ్,బుర్ర దశగౌడ్,ఉయ్యాల భూమయ్య,చేను హేలపతి ,లింగంపల్లి దేవయ్య,ఓన్నారపు దేవయ్య, ముద్రకోల గణేష్,కోరుధాల తిరుపతి,కర్రోజు ప్రభాకర్,కుంభం రవీందర్, మ్యాన రాజేష్, ముద్రాకోల నర్సయ్య, ముదాం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# దేశ ఐక్యతకు వల్లభాయ్ పటేల్ విశేష కృషి






- రాబోయే తరాల్లో ఇదే స్ఫూర్తి కొనసాగాలి
- అన్ని రంగాల్లో దేశ అభివృద్ధి
- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్
- యూనిటీ మార్చ్, నషా ముక్త్ భారత్ కార్యక్రమాలు

మేకార్తి దినపత్రిక, నవంబర్ 18, సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

దేశ ఐక్యతకు మాజీ ఉప ప్రధాని వల్లభాయ్ పటేల్ విశేష కృషి చేశారని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. మాజీ ఉప ప్రధాని వల్లభాయ్ పటేల్ 150 జయంతిని పురస్కరించుకొనిలి యూనిటీ మార్చ్, నషా ముక్త్ భారత్ కార్యక్రమం చేపట్టి ఐదు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు సిరిసిల్ల బతుకమ్మ ఘాట్ వద్ద, కొత్త చెరువు వద్ద జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్, జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథిగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే హాజరయ్యారు. ముందుగా మాజీ ఉప ప్రధాని వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బతుకమ్మ ఘాట్ నుంచి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, ఎమ్మెల్సీ,విద్యాలయాల విద్యార్థులు, ఎన్ సీ సీ, ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు యువత పెద్ద సంఖ్యలో కొత్త చెరువు వద్దకు యూనిటీ మార్చ్ లో భాగంగా తరలివెళ్లారు. కొత్త చెరువు పార్కులో ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమం వద్ద నషా ముక్త్ భారత్ పై సిరిసిల్ల మెడికల్ కాలేజీ విద్యార్థులు ఫ్లాష్ మాబ్ ద్వారా ఇచ్చిన ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత 500 లకు పైగా ఉన్న సంస్థానలను సర్దార్ వల్లభాయ్ పటేల్ ఏకం చేసి, దేశ ఐక్యతకు కృషి చేశారని కొనియాడారు. నిజాం ప్రాంతాన్ని దేశంలో కలిపారని గుర్తు చేశారు. పటేల్ స్ఫూర్తితో యువత దేశ ఐక్యతకు కృషి చేయాలని పిలుపు ఇచ్చారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. వికసిత్ భారత్ - 2047 లో భాగంగా అన్ని రంగాలను ప్రధాని వృద్ధిలోకి తీసుకువెళ్తున్నారని తెలిపారు. యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, దేశ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని పిలుపు ఇచ్చారు. దేశంలో 5కోట్ల 70 లక్షల మంది డ్రగ్స్ బారిన పడి ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. యువత రాజకీయాల్లోకి రావాలని, దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపు ఇచ్చారు.ఎమ్మెల్సీ చిన్న మైల్ అంజిరెడ్డి మాట్లాడారు. దేశ ఐక్యత, అభివృద్ధికి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో కృషి చేశారని కొనియాడారు. పటేల్ కృషితోనే దేశంలో వివిధ సంస్థానాలు కలిశాయని వివరించారు.వివిధ శాఖల సమన్వయంతో డ్రగ్స్ రహిత జిల్లాకు కృషి విద్యాశాఖ, ఇంటర్, డిగ్రీ కళాశాలలు, జిల్లా సంక్షేమ శాఖ, పోలీసుల సమన్వయంతో జిల్లాను డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. డ్రగ్స్ తో కలిగే నష్టాలు ఇబ్బందులపై అవగాహన కలిగించేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వివరించారు. దేశ ఐక్యత, అభివృద్ధికి సర్దార్ వల్లభాయ్ పటేల్ అందించిన సేవలను కొనియాడారు. సమాచారం ఇవ్వాలి జిల్లాలో ఎక్కడైనా డ్రగ్స్ వ్యాప్తి చేస్తున్న సమాచారం ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఎస్పీ మహేష్ బి గీతే పేర్కొన్నారు. డ్రగ్స్ రహిత జిల్లా కోసం ప్రణాళిక ప్రకారం ముందుకు వెళు తున్నామని తెలిపారు.వైద్య కళాశాల విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ భరోసా ఇచ్చారు. ఏమీ కావాలో తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఫ్లాష్ మాబ్ ద్వారా ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు.

ఈ కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, ఎన్ వై కే కో ఆర్డినేటర్ రాంబాబు, డీవైఎస్ఓ రాందాస్, డీఐఈఓ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, తహసీల్దార్ మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అక్షర సేద్యానికి అశ్రునివాళులు విశ్వ కవి అందెశ్రీ సంస్మరణ గీతం



మేకార్తి దినపత్రిక నవంబర్ 18 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

పల్లవి/ పాట మాటల రాగమేది పల్లె ప్రకృతి కలము ఏది కాలమే నిన్ను మోసేన,,,,,,మా అందెశ్రీ మము విడిచెనా (పాట ) చరణం/ ఓరుగల్లు ముద్దుబిడ్డ కన్న ఊరు రేబర్తిలో/ మట్టిని నువ్వు నమ్ముకున్నవు ఎట్టి కూలీ పనులు చేసి/ కష్టమెంతో పడ్డవూ,,,,,మా అందె ఎల్లయ్యగాను (పాట )చరణం/ పల్లె పాటల పదములల్లి తల్లిని మెప్పించగలిగే /ఘల్లు ఘల్లున ఓరుగల్లు చరితనే తన కీర్తి పాటే/ ఎల్లలందరూ మురిసేనే,,,, ఖ్యాతిగా వర్ధిల్లేనే (పాట)చరణం/ మాయమై పోయేనమ్మ మనిషన్నవాడు అనెనూ/ మానవత్వం ఉన్నవాడు నోటికొక్కడు ఉంటాడనెను/ సృష్టిలోనా జన్మనే,,,,,,, ఇష్టముగా తన కవిత రాసే (పాట)చరణం/ జాతి గుండెలో జీవనదమై జాలువారే జానపదమై /కొమ్మ చెక్కితే బొమ్మ అనేను కొలిచి మొక్కితే అమ్మ అనెను/ జీవితాన మర్మమూ,,,,,, తెలియపరిచే గమ్యమూ (పాట)చరణం/ డప్పులోని మ్రోగే దరువును చంద్ర నిప్పుల నాదం అనేను/ మాదిగోయ్యలా మేథ నుండి పురుడుబోసెను డప్పు అనెను/ కాలి గజ్జె కదలగా,,, ఇలలో ఖ్యాతి పొందగా (పాట )చరణం/ చూడ చక్కని తల్లిని మొక్కే చుక్కలలో జాబిలమ్మయి/ మల్ల జన్మకు రుణము తీర్చ తల్లి కడుపులో పుడుతనంటివి /సూరవ్వకు మొక్కేనా,,,,, సుక్కలల్లో కలిసెనా (పాట )చరణం/ జంజా మారుతా జన నినాదమై జయహే గీతము జగతిలోన /తెనుగొల్ల ఎల్లమ్మకు బ్రతుకు జీవన గతిని తెలిపి /కలమునే కదిలిస్తివా,,,,కులము కొలిచిరి నిన్నుగా (పాట )చరణం/ వాక్కులమ్మనే మొక్కినావు చెక్కిన శిల్పంబు నీవు/ ప్రజల గుండెలో నిలిచే పాట జయ జయహే తెలంగాణమూ/ జాతి కంకితం చేసేగా,,,,,పుడమి పులకరించేగా (పాట )చరణం/ విశ్వ మానవ కవిగా ఎదిగి తనువునే తను అమ్ముకోక/ అక్షరాలు నిన్ను అడిగే ఒక్క మాట చెప్పలేదని/ ఎల్లకాలం నిలిచెనో,,,, వాసికి తన చరితరో (పాట)చరణం/ అగ్ని వర్షమే కురిసే కవిగా తెలంగాణ ఆత్మనంత/ అక్షరాలలో నింపినావు నాలుగు కోట్ల ప్రజలక%శీ%త/ నేలరాలిన శిఖరమా,,,, సాయితీ మా అందెశ్రీ (పాట )చరణం/ తెలంగాణ రాష్ట్ర గీతం తరతరాలకు కవిగా నేస్తం /తెలంగాణ చరితనంతా సంస్కృతిని గుర్తు చేసి /కవిగా గుండెల్లో నిలిచెనా,,,,, మా అందె మూగ భోయేనా (పాట )చరణం/ పాటలల్లో పదము అయ్యి ఆటలల్లో అడుగులయ్యి /ప్రజాకవిగా నిలిచినావు ప్రజల గుండెలో కొలిచినారు/ అందెశ్రీకి వందనం,,,,అందుకో కళావందనం (పాట ) రచయిత : పిస్సింటి రత్నం (తెలంగాణ సాంస్కృతిక సారధి కవి గాయకులు)

# మాదకద్రవ్యాల నివారణ ప్రతిజ్ఞ.





మేకార్తి దినపత్రిక నవంబర్ గంభీరావుపేట మండల రిపోర్టర్

గంభీరావుపేట మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఈరోజు కమిషన రేట్ అఫ్ కాలేజీ ఎడ్యుకేషన్ హైదరాబాద్ వారి ఆదేశానుసారం "నషా ముక్తభారత్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా తెలంగాణ లో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలని సంకల్పంతో కళాశాల చెందిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పాక. ధర్మపురి ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్. విజయలక్ష్మి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రము లో తలపెట్టిన డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలనే సంకల్పం లో భాగంగా ప్రతి ఒక్కరు మాదకద్రవ్యాలను వాడకూడదని, ఎవరైనా ఒకవేళ వాడితే టోల్ ఫ్రీ నెంబర్1908 కు కాల్ చేసి, డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఉండాలని కోరారు, డ్రగ్స్ ని వాడకం, అమ్మడం,కొనడం, నేరమని ఉన్నతమైన ఆదర్శాలతో నేటి యువత దేశ భవిష్యత్తును ఉన్నతమైన ఆదర్శలతో నేటి యువత దేశ భవిష్యత్తును నిర్దేశించేలా ఉండాలని కోరారు. అనంతరం విద్యార్థిని విద్యార్థుల చేత మాదకద్రవ్యాల నివారణ ప్రతిజ్ఞ చేయించారు.

ఇట్టి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం. ప్రభాకర్, ఎన్ ఎస్ ఎస్ పి ఓ ధర్మపురి,డాక్టర్ ఆదివిష్ణువు డాక్టర్. కె. వి. బిక్షమయ్య, మనోహర్, సుచరణ్ శ్రీనివాస్, జగన్నాథం మహేష్, శైలజ భార్గవి అధ్యాపకులు అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు కేటీఆర్ భరోసా

మేకార్తి దినపత్రిక నవంబర్ 18 సిరిసిల్ల ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న ఆటో డ్రైవర్లకు రూ. 5 లక్షల ప్రమాద బీమా కడతానని హామీ ఇచ్చిన కేటీఆర్ గత ప్రభుత్వంలో ఉన్న రూ. 5 లక్షల బీమాను రద్దు చేసి ఆటో డ్రైవర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ద్రోహం చేసింది దీంతో నా సొంత డబ్బులతో జిల్లాలోనే ఆటో డ్రైవర్లందరికీ రూ.5 లక్షల ప్రమాద బీమా చెల్లిస్తా ఆటో అన్నలకు బాకీ పడిన రూ. 24 వేలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలి కేటీఆర్.

# మంచాల కొండయ్యను పరామర్శించిన కాంగ్రెస్ నేత.

మేకార్తి దినపత్రిక నవంబర్ 18 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



చేర్యాల పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సినియర్ నేత, కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంచాల చిరంజీవులు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఓ ప్రయివేట్ హాస్పిటల్లో వైద్య చికిత్స అనంతరం చేర్యాల పట్టణంలోని వారి నివాసనికి వచ్చిన నేపథ్యంలో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్ము రవి, బ్లాక్ కాంగ్రెస్ చేర్యాల అధ్యక్షులు మంజే మల్లేశం లు కలిసి మంచాల చిరంజీవి, వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆరోగ్య స్థితిగతులు అడిగి తెలుసుకుని మనోధైర్యాన్ని ఇచ్చారు.

# అండర్ 14 క్రికెటర్ కు సన్మానం,

- ఉన్నత స్థాయిలో రాణించాలని ప్రశంసలు,
- ప్రవీణ్ జె టోనీ.



మేకార్తి దినపత్రిక నవంబర్ 18 సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామం కు చెందిన విద్యార్థి,సెప్టెంబర్ టెన్త్ రాజీవ్ నగర్ లో జరిగినటువంటి అండర్ 14 జిల్లా జట్టు కోసం మొదటగా 300 పైగా క్రీడాకారులు పాల్గొన్న క్రీడాకారులలో, అందులోనుండి 30 ప్రభుబుల్స్ సెలెక్ట్ చేయడం జరిగింది మంచి ప్రతిభ చూపిన 18 మంది క్రీడాకారులు సెలక్ట్ చేయడం జరిగింది తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామానికి చెందిన పాలకుర్తి ఆశ్రిత్ సాయి అనే అబ్బాయి ( మాస్టర్ మైండ్ స్కూల్ సిరిసిల్ల) విద్యార్థి జిల్లా జట్టు కీ సెలెక్ట్ అయ్యాడు, కరీంనగర్ లో జరిగే రాష్ట్ర స్థాయి టోర్నీ జరుగుతుంది నేడు ఇట్టి విద్యార్థి నీ తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యాలయం లో అధ్యక్షుడు జలగం ప్రవీణ్ టోనీ శాలువాతో సత్కరించి అభినందించడం జరిగింది, భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించాలని కోరుతూ తనకు నూతన క్రికెట్ బ్యాట్ అందివ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో ప్రవీణ్ తో పాటు మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు నేరల నరసింగం గౌడ్, డైరెక్టర్స్ పొన్నాల పరుశురాం,ఆరేపల్లి బాలు,పార్టీ నాయకులు మచ్చ శ్రీనివాస్,గుగ్గిళ్ళ శ్రీకాంత్ గౌడ్, గట్టు లింగా రెడ్డి,మహేష్ క్రికెట్ కోచ్ చుంచుల కిషన్ గారు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ నగర్ బస్తీ దవాఖాన, అంబేద్కర్ నగర్ యూపీహెచ్ సీల్లో ఆకస్మిక తనిఖీ

- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ప్రభుత్వ వైద్య సేవలపై అవగాహన కల్పించాలి

మేకార్తి దినపత్రిక, నవంబర్ 18 ,సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



ప్రభుత్వ వైద్య సేవలపై అవగాహన కల్పించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రాజీవ్ నగర్ బస్తీ దవాఖాన, అంబేద్కర్ నగర్ యూపీహెచ్ సీల్లో మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా ఆసుపత్రుల్లో ఓపీ రిజిస్టర్, ల్యాబ్, ఫార్మసీ, ఇమ్యూనైజేషన్ గది, ఇన్ పేషెంట్ గదులు,ఇతర గదులు, ఆవరణ పరిశీలించారు.వైద్య సేవలకు వచ్చిన రోగులతో మాట్లాడారు. ఏ ఏ పరీక్షలు చేశారు? వైద్యం పై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. సీజనల్ వ్యాధులపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే వారికి అవగాహన కల్పించాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని తెలిపారు. గర్భిణులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్స్ బెనిఫిట్స్ పొందకపోవడం బాధాకరమే..

– ప్రొఫెసర్ కోదండరాం..

మేకార్తి,దినపత్రిక నవంబర్ 17: రాష్ట్ర ప్రభుత్వం 2024లో పదవి విరమణ పొందిన ఉద్యోగులకు ఇప్పటి వరకు పెన్షన్లను ఇవ్వకపోవడం శోచనీయమని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగస్తులకు మూడేళ్ల కాలా పరిమితి పెంచిన విషయాన్ని గుర్తు చేశారు. దానిలో భాగంగా 2024లో 9 వేల మంది ప్రభుత్వ ఉద్యోగస్తులు పదవి విరమణ పొందారని చెప్పారు.పదవి విరమణ పొందిన వారికి రాష్ట్ర ప్రభుత్వం నుండి లభించే జిపిఎ పెన్షన్స్ తదితర బెనిఫిట్స్ పొందకపోవడం బాధాకరమేనని పేర్కొన్నారు. పెన్షనర్స్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వ పెన్షన్ దారుల సంయుక్త కార్యచరణ సమితి ఆధ్వర్యంలో సోమవారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో బెనిఫిట్స్ సాధన కొరకై పెన్షనర్ మహాధర్న చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ కోదండరాం హాజరై మాట్లాడుతూ రిటైర్డ్ అయిన ఉద్యోగస్తులు డబ్బులు వస్తాయన్న ఆశతో ఉంటారని, అవి రాకపోయేసరికి మనోవేదనకు గురై మరణించిన పెన్షనర్ కుటుంబం రోడ్డున పడే దుస్థితి నెలకొందన్నారు. పెన్షన్ దారుల పెన్షన్లపై కొంతమంది బ్రోకర్లు ఆశ చూపి మేము వచ్చేలా చేసి ఇప్పిస్తామని మాయమాటలు చెప్పడంతో మోసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని దళారుల చేతికి పోకుండా నేరుగా ప్రభుత్వమే ఇచ్చేలా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేసేందుకు కృషి చేస్తానని అలానే క్యాబినెట్ సమావేశంలో పెన్షన్ దారుల విషయాన్ని కూడా వెల్లడించాలని ప్రభుత్వాని కోరతానని హామీ ఇచ్చారు. జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ కే లక్ష్మయ్య మాట్లాడుతూ పెన్షనర్స్ మనోవేదన గురై మానసికంగా కృంగిపోతూ మరణిస్తున్నారని పెన్షన్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పెన్షనర్స్ చేసుకునే ఆత్మహత్యలను ప్రభుత్వం ఆపాలని కోరారు. బెనిఫిట్స్ కోసం ఈ వయసులో ఉద్యమాలు చేసే పరిస్థితి తీసుకురావద్దని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో తులసి సత్యనారాయణ నర్సింగ్ రావు తోపాటు పెన్షన్ దారులు భారీగా పాల్గొన్నారు.




# భూ సేకరణ ప్రాంతాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్.



మేకార్తి దినపత్రిక నవంబర్ 18
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

మల్లన్న సాగర్ నుండి హైద్రాబాద్ కు తాగునీటి అందించడం కోసం హైదరాబాద్ మెట్రో పాలిటన్ వాటర్ సప్లై ప్రాజెక్ట్ లో భాగంగా కుకునూరుపల్లి మండలంలోనీ తిప్పారం గ్రామంలో 50 ఎకరాలు భూ సేకరణ ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మల్లన్న సాగర్ వెంబడి రా వాటర్ పంపు హౌస్ పక్కన భూమి సేకరించినట్లు రెవెన్యూ అధికారులు కలెక్టర్ కి తెలిపారు. భూమి చదును చేసి హద్దులు పాతాలని తెలిపారు. ఇంజినీరింగ్ అధికారులు భూమిని పరిశీలించి ప్రాజెక్ట్ కావలసిన మ్యాపింగ్ రూపొందించాలని తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్డీవో చంద్రకళ, తహసిల్దార్, ఇంజినీరింగ్ అధికారులు తదితరులు ఉన్నారు.

# రాష్ట్రంలో ఎదుర్కొంటున్న ఆదివాసి ఎరుకల సమస్యలను పరిష్కరించాలి..

మేకార్తి,దినపత్రిక నవంబర్ 17: మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలిసిన తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం ప్రతినిధులు.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఎరుకల అభివృద్ధి కోసం ప్రత్యేక ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి 500 కోట్లు బడ్జెట్ కేటాయించాలని మంత్రిని కోరిన సంఘం అధ్యక్షులు లోకిని రాజు..మేకార్తి, దినపత్రిక నవంబర్ 18: రాష్ట్రంలో ఎదుర్కొంటున్న ఆదివాసి ఎరుకల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు సంఘం నాయకులతో కలిసి మంగళవారం మినిస్టర్ క్వార్టర్స్ లోని గిరిజన శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలిసి ఆదివాసులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఆదివాసి తెగలు ఎరుకలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి వివరించారు. అనంతరం లోకిని రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చిందని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రత్యేక ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి 500 కోట్ల బడ్జెట్ కేటాయించాలని కోరారు. గత ప్రభుత్వం 60 కోట్లతో ఎరుకల ఎంపైర్మెంట్ స్కీమును ప్రవేశపెట్టిందని కాంగ్రెస్ ప్రభుత్వం యధావిధిగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలానే నిజాంపేట్ లో ఏకలవ్య భవనం నిర్మాణం జరుగుతుందని నిధులు లేక అసంపూర్తిగా ఉందని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి అదనంగా ఐదు కోట్లు బడ్జెట్ కేటాయించి భవనాన్ని పూర్తి చేసి ఎరుకల జాతికి అంకితం చేయాలని కోరారు. అనేక విషయాలను మంత్రి దృష్టికి తీసుకెళ్తే వారు స్థానికులంగా స్పందించి కాంగ్రెస్ ప్రభుత్వం లో న్యాయం జరుగుతుంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరికి తీసుకెళ్లి మీ సమస్యలు అన్నిటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రూ.30 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఎస్ఐ

మేకార్తి దినపత్రిక నవంబర్ 18 ప్రతినిధి

మెదక్ జిల్లా టెక్మాల్ పోలీస్ స్టేషన్‌పై దాడి చేసి, రూ.30 వేలు లంచం తీసుకుంటున్న ఎస్ఐ రాజేష్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ అధికారులు..ఏసీబీ అధికారుల నుండి తప్పించుకుని పారిపోతున్న రాజేష్‌ను, చేజ్ చేసి గ్రామ శివారులో ఉన్న వ్యవసాయ పొలాల వద్ద పట్టుకున్న అధికారులు..ఎస్ఐ రాజేష్ ఏసీబీ అధికారులకు చిక్కడంతో టపాకాయలు కాల్చి సంబురాలు చేసుకున్న గ్రామ ప్రజలు..!!



# ఆయిల్ పామ్ విస్తీర్ణం పెంపునకు పటిష్ట ప్రణాళిక

– ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
– లాభసాటి ఆయిల్ పామ్ పంటపై రైతులకు అవగాహన కల్పించాలి
– ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ లక్ష్యాల సాధనపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన ఇంచార్జి కలెక్టర్

మేకార్తి దినపత్రిక నవంబర్ 18
సిరిసిల్ల, జిల్లా ప్రతినిధి

ఆయిల్ పామ్ పంట విస్తీర్ణం పెంపునకు పటిష్ట ప్రణాళిక అమలు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ లక్ష్యాల సాధనపై ఉద్యానవన శాఖ, వ్యవసాయ శాఖ, సహకార శాఖ అధికారులతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. దేశ అవసరాలకు సరిపడా వంట నూనె మన దగ్గర పండటం లేదని, విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఉందని, దీనివల్ల దేశానికి కోట్లలో నష్టం వస్తుందని అన్నారు. ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ పెరగడం వల్ల రైతులకు అధిక లాభం జరగడంతో పాటు దేశానికి కూడా ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. ఆయిల్ పామ్ పంట విస్తరణ కోసం ప్రభుత్వం అనేక సబ్సిడీలను అందిస్తుందని, రైతులకు అంతర్ పంటల ద్వారా మొదటి మూడు సంవత్సరాలు ఆదాయం లభిస్తుందన్నారు. జిల్లాలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి 4 వేల ఎకరాలలో ఆయిల్ ఫామ్ పంట సాగు విస్తీర్ణం లక్ష్యమని తెలిపారు. జిల్లాలో ఉన్న 24 పీఏసీఎస్ ల ద్వారా ఒక్కో పీఏసీఎస్ కు 120 ఎకరాలు, ఉద్యానవన శాఖ అధికారులకు వంద ఎకరాలు, వ్యవసాయ శాఖ ఏఓ లకు 20 ఎకరాలు, ఏఈవో లకు 10 ఎకరాలు లక్ష్యం సాధించాలని అన్నారు. ఆయిల్ పామ్ సాగుకు ఆసక్తిగా ఉన్న రైతుల రిజిస్ట్రేషన్, పరిపాలన మంజూరు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగుకు ఆసక్తి చూపుతున్న రైతుల వద్ద నుంచి మొక్కలు, డ్రిప్ ఏర్పాటుకు రైతుల వాటా డీడీలను సేకరించి సంబంధిత ఏజెన్సీల ద్వారా డ్రిప్ సౌకర్యం సత్వరమే అందేలా చూడాలని, నిర్దేశిత లక్ష్యం ప్రకారం ఆయిల్ పామ్ సాగు ప్లాంటేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. జూలై నుంచి ఇప్పటిదాకా 67 మంది రైతుల నుంచి 257 ఎకరాల్లో 110 టన్నులు సేకరించి, రూ.19,681 టన్నుకు మద్దతు ధర వచ్చిందని, ప్రీ యూనిక్ కంపెనీ సేకరించడం జరిగిందని తెలిపారు. సిద్దిపేట జిల్లాలో కంపెనీ ఉందని, రైతులకు పంట విక్రయించేందుకు ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు. ఆయిల్ పామ్ పంట సాగుతో లాభాలు, సాగు విధానం, మద్దతు ధర, తదితర అంశాలపై రూపొందించిన కరపత్రాన్ని ఇంచార్జి కలెక్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి లత, జిల్లా కో ఆపరేటివ్ అధికారి రామకృష్ణ, హార్టికల్చర్ అధికారులు వి.గోవర్దన్, లోకేష్, కంపెనీ ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# అసిస్టెంట్ హెల్పర్ల కు పదోన్నతి కల్పించాలి

నవంబర్ 18 నుండి నల్ల బ్యాడ్జీలు పెట్టుకొని విధులకు హాజరవుతూ నిరసన



నవంబర్ 24 సోమవారం రోజున సెస్ ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున ధర్నా తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఈరోజు సెస్ ఎండి కి , చైర్మన్ కు లెటర్లు అందించడం జరిగింది అనంతరం నల్ల బ్యాడ్జీలు పెట్టుకొని సెస్ ఆఫీస్ ముందు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందిఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి , జిల్లా కార్యదర్శి కోడం రమణ వివిధ మండలాల నుండి సెస్ అసిస్టెంట్ హెల్పర్లు పాల్గొన్నారు.

# ఇద్దరు పిల్లల నిబంధన' ఎత్తివేతకు గవర్నర్ ఆమోదం




మేకార్తి దినపత్రిక

స్థానిక సంస్థల ఎన్నికలకు కొత్త దారులు ప్రజాప్రతినిధుల అవకాశాలకు మళ్లీ హరితపతాకం తెలంగాణ: స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలంటే ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉండకూడదన్న నిబంధనకు రాష్ట్ర ప్రభుత్వం విధించిన అడ్డంకులు అధికారికంగా తొలగిపోయాయి. ప్రభుత్వం ఇటీవల తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా జారీ చేసిన ఆర్డినెన్సుకు రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. దీంతో దశాబ్దాలుగా అమలులో ఉన్న ఈ నిబంధన రద్దై, స్థానిక ఎన్నికల్లో పోటీ చేయాలనే ఆసక్తి ఉన్న వేలాది మంది అభ్యర్థులకు కొత్త అవకాశాలు లభించనున్నాయి.

# హైదరాబాద్ మహిళా జర్నలిస్టులపై ఆన్‌లైన్‌లో వస్తున్న బెదిరింపులు, దుర్భాషలపై కఠిన చర్యలు

మేకార్తి దినపత్రిక నవంబర్ 18

తీసుకుంటామని నగర పోలీసు కమిషనర్ వి.సి. సజ్జనార్ హామీ ఇచ్చారు. స్వతంత్ర జర్నలిస్టు తులసి చందు సహా పలువురు మహిళా జర్నలిస్టులు మంగళవారం కమిషనర్‌కు ఫిర్యాదు సమర్పించారు. తమపై జరుగుతున్న నిరంతర ట్రోలింగ్, వేధింపులు, బెదిరింపులు, అసభ్య దాడుల వివరాలను వారు అందించారు.

ట్రోలింగ్ వీడియోలు చూపించిన జర్నలిస్టులు జర్నలిస్టుల ప్రతినిధి బృందం ట్రోలింగ్ స్వరూపాన్ని చూపించే అనేక వీడియోలను కమిషనర్‌కు ప్లే చేసి చూపించింది. పలు సోషల్ మీడియా హ్యాండిల్లు నిరంతరం విద్వేష వ్యాఖ్యలు, అసభ్య పోస్టులు, దాడులు చేస్తూ మహిళా జర్నలిస్టులను అవమానించాలని, భయపెట్టాలని చూస్తున్నాయని వారు తెలిపారు.సజ్జనార్ అందుబాటులో ఉన్న లింకులు, స్క్రీన్‌షాట్లు, వీడియోలను తన కార్యాలయానికి ఇవ్వాలని కోరారు. "చర్యలు తీసుకుంటాం. మీరు త్వరలో చూస్తారు. చర్యల తర్వాత మళ్లీ మాట్లాడుతాను," అని ఆయన జర్నలిస్టులకు చెప్పినట్లు తెలుస్తోంది.'బెదిరింపుల దూషణలు సమన్వయంగా జరుగుతున్నాయి'రాతపూర్వకంగా ఇచ్చిన ఫిర్యాదులో మహిళా జర్నలిస్టులు తమపై "క్రమబద్ధమైన ఆన్‌లైన్ వేధింపుల ధోరణి" కొన



# ఎల్లంపల్లికి చేరుకున్న ఎర్ర రాజశేఖర్ శవం

- గ్రామంలో భారీ బందోబస్తు
- అంత్యక్రియలు నిర్వహించాలని అధికారుల వేడుకోలు
- అంత్యక్రియలు చేయమని చెబుతున్న మృతుని కుటుంబం
- కుటుంబ సభ్యులకు నచ్చజెప్పే ప్రయత్నం చేసిన




తహసిల్దార్ నాగయ్య

**మేకార్తి దినపత్రిక**
ఎల్లంపల్లి గ్రామానికి చెందిన దళిత యువకుడు ఎర్ర రాజశేఖర్ హత్య సందర్భంగా గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. కాసేపటి క్రితం రాజశేఖర్ శవాన్ని ఎల్లంపల్లి గ్రామానికి పోలీసులు తరలించారు. అయితే అంత్యక్రియలు రాత్రికి నిర్వహించాలని స్థానిక ఎమ్మార్వో నాగయ్య కుటుంబ సభ్యులను కోరగా వారు నిరాకరించారు. ఇంకా బంధువులు ఎవరు రాలేదని రేపు ఉదయం అంతక్రియలు నిర్వహిస్తామని చెప్పారు. ప్రభుత్వం నుండి రావలసిన నష్టపరిహారం అదేవిధంగా ఇతర బెనిఫిట్స్ అందుతాయని ఇందులో ఎలాంటి సందేహం పెట్టుకోవద్దని ఎమ్మార్వో నాగయ్య కుటుంబ సభ్యులను కోరారు. అయినప్పటికీ శవాన్ని అంతక్రియలు నిర్వహించకుండా గ్రామంలోనే ఉంచారు. ప్రస్తుతం పోలీసు అధికారులు రెవిన్యూ తదితర శాఖల అధికారులు గ్రామాల్లోనే తీష్ట వేశారు. ప్రస్తుతం గ్రామంలో పరిస్థితిలో గంభీరంగా మారాయి.

## తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో బిజెపి మరియు ఈ.సీ కి వ్యతిరేకంగా నిరసన

**మేకార్తి దినపత్రిక**
నేడు గాంధీ భవన్ లో నిర్వహించిన మహా నిరసన సభలో పాల్గొన్న సంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్ గౌడ్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అక్బర్ మరియు జహీరాబాద్ డివిజన్ లో గల వివిధ మండలాల యుత్ కాంగ్రెస్ అధ్యక్షులు మరియు ఝరాసంగం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవేందర్, ప్రధాన కార్యదర్శి చింతలగట్టు శివరాజ్, యుత్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు అంబేద్కర్, రాష్ట్ర కోఆర్డినేటర్ శివ, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఫకృద్దీన్, సోషల్ మీడియా కో-కోఆర్డినేటర్ నవీన్,యుత్ కాంగ్రెస్ నాయకులు కృష్ణ,మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి మరియు ఈ.సీ కి వ్యతిరేకంగా నిరసన

**మేకార్తి దినపత్రిక**



యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా నిరసన సభలో పాల్గొన్న సంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్ గౌడ్, మరియు ఝరాసంగం మండల యూత్ కాంగ్రెస్ కార్యదర్శి చింతలగట్టు శివరాజ్, , సోషల్ మీడియా కో-కోఆర్డినేటర్ నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## ల్యాబ్ టెక్నీషియన్.11 రాష్ట్ర సచివాలయం. లోని తన కార్యాలయంలో. ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులు విడుదల చేశారు.

**మేకార్తి దినపత్రిక**
రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా హైదరాబాద్ రాష్ట్ర సచివాలయం లోని తన కార్యాలయం లో ల్యాబ్ టెక్నిషియన్ గ్రేడ్ - ఎఎ ఫలితాలను హెల్త్ సెక్రెటరీ డా క్రిస్టినా జడ్ చోంగ్తూ, మెడికల్ బోర్డు అధికారులతో కలసి విడుదల చేశారు.




## జైలుకు వెళ్లడం కవిత చేసుకున్న కర్మ కాదా. ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**మేకార్తి దినపత్రిక**
జాగృతి అధ్యక్షురాలు కవితపై సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కవిత జైలుకు వెళ్లడం, ఎంపీగా ఓడిపోవడం, వెన్నుపోటు దారురాలిగా మిగిలిపోవడం ఆమె చేసుకున్న కర్మ కాదా..? అని ప్రశ్నించారు. కవిత ఇప్పటికైనా ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆపకపోతే, బీఆర్ఎస్ కార్య కర్తలు సైతం ఆమె గురించి మాట్లాడక తప్పదని చింతా ప్రభాకర్ హెచ్చరించారు.



## సిద్దిపేట జిల్లా నుంచి క్రికెట్ ఇండియా టీంకు

**మేకార్తి దినపత్రిక**
అక్బర్పేట భూంపల్లి మండలం చిట్టాపూర్ గ్రామానికి చెందిన పోతనక అభిలాష్ డాడ్జ్బాల్ భారత జట్టుకు ఎంపికయ్యాడు. సిద్దిపేట నుంచి జిల్లా స్థాయికి, జాతీయ స్థాయికి ఎదిగిన అభిలాష్.. క్రికెట్తో సహా ఇతర క్రీడల్లోనూ చురుకైన పాత్ర పోషించేవాడు. దేశంలోని వివిధ రాష్ట్రాల క్రీడాకారులతో జరిగిన టెస్టులో మెరుగైన ప్రతిభ కనబరిచి జాతీయ జట్టులో సుస్థిర స్థానం సంపాదించిన అతడిని జిల్లా వాసులు అభినందిస్తున్నారు.



## సమస్యలుంటే నేరుగా ఫిర్యాదు చేయండి: సంగారెడ్డి ఎస్పీ

**మేకార్తి దినపత్రిక**



ఎలాంటి సమస్యలు ఉన్నా ప్రజలు నేరుగా తనకు ఫిర్యాదు చేయవచ్చని సంగారెడ్డి ఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. అందిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత స్టేషన్ ఎస్.ఐ.లను ఎస్పీ ఆదేశించారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## వచ్చే 2 రోజులు అధికంగా చలిగాలుల ప్రభావం ఉంటుంది

**మేకార్తి దినపత్రిక**



రాష్ట్రవ్యాప్తంగా వచ్చే రెండు రోజులు చలిగాలుల ప్రభావం తీవ్రంగా ఉంటుందని వాతావరణ నిపుణులు వెల్లడించారు. కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3-4 డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందన్నారు. రేపు పశ్చిమ, ఉత్తర తెలంగాణలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 6-9 డిగ్రీలకు, హైదరాబాద్లో 7-11 డిగ్రీలకు పడిపోయే ఛాన్స్ ఉందని తెలిపారు. ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

## సంగారెడ్డి జిల్లా'పిల్లలు ఇంటి నుంచి వెళ్లగొట్టారు.. ఆదుకోండి'

**మేకార్తి దినపత్రిక**



పిల్లలు వెళ్లగొట్టారు.. మమ్మల్ని ఆదుకోండి అంటూ వృద్ధ దంపతులు వాపోయారు. సంగారెడ్డి జిల్లా కందికి చెందిన వృద్ధ దంపతులు సక్కు బాయి, రామచంద్రారెడ్డి తమను పిల్లలు ఇంటి నుంచి వెళ్లగొట్టారని ప్రజావాణిలో కలెక్టర్ ప్రావీణ్యకు ఫిర్యాదు చేశారు. భూమి అమ్మి డబ్బులు ఇస్తే, పిల్లలు తమను పట్టించుకోవడం లేదని, తమను ఆదుకోవడానికి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ను కోరారు.

## నిజాంపేటలో ఉమ్మడి జిల్లా రెజ్లింగ్ పోటీలు

**మేకార్తి దినపత్రిక**
ఉమ్మడి మెదక్ జిల్లా రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలు సోమవారం నిజాంపేట పాఠశాల ఆవరణలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. అండర్-17 బాలురు, అండర్-14 బాలికల విభాగాల్లో ఈ పోటీలను ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఫిజికల్ డైరెక్టర్ విఠల్ నాయక్ ప్రారంభించారు. ఇందులో ఫ్రీ స్టైల్, గ్రీకో రోమన్ విభాగాల్లో రెజ్లింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు పీడీ సంతోష్ తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు.



## ఈనెల 23న పరీక్ష.. మిస్ చేయకండి

**మేకార్తి దినపత్రిక**
ఈనెల 23న ఉదయం 9:30 నుంచి 12:30 గంటల వరకు %చీవీమీ% పరీక్ష నిర్వహించనున్నట్లు ఉమ్మడి మెదక్ జిల్లా అధికారులు తెలిపారు. %ఘఘ.ఎంవ్.వశ్రీఖఅస్త్రుఖు.ఆశీఎ% నేమ్, పాస్వర్డ్ ఉపయోగించి హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకోవాలని చెప్పారు .ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే అర్హులని చెప్పారు. పేద, ప్రతిభావంతులైన విద్యార్థులకు స్కాలర్షిప్ అందించడమే %చీవీమీ% పరీక్ష ప్రధాన ఉద్దేశం అన్నారు.




## ఈ నెల 21 నుంచి స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు

**మేకార్తి దినపత్రిక**
సంగారెడ్డి జిల్లాలోని అన్ని మండలాల్లో ఈ నెల 21 నుంచి స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించాలని డీఈఓ వెంకటేశ్వర్లు ఆదేశించారు. ఆయన సోమవారం మాట్లాడుతూ.. ఈ నెల 21, 22 తేదీల్లో ప్రాథమిక స్థాయి ఉపాధ్యా యులకు, 24, 25 తేదీల్లో ప్రాథమికోన్నత స్థాయి ఉపాధ్యా యులకు సమావేశాలు జరుగుతాయని తెలిపారు. ఈ సమావేశాలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఎంఈఓలకు సూచించారు.



## ఒకే కుటుంబంలో 18 మంది మృతి



**మేకార్తి దినపత్రిక**
సౌదీలో ఘోర బస్సు ప్రమాదం %న్ణ%లో పెను విషాదాన్ని నింపింది. మృతులంతా %న్ణ% వాసులే కాగా రాంనగర్లోని నసీరుద్దీన్ ఫ్యామిలీకి చెందిన 18 మంది మరణించడం తీవ్రంగా కలిచివేస్తోంది. నసీరుద్దీన్ 18 మంది కుటుంబ సభ్యులతో కలిసి ఉమ్రా యాత్రకు వెళ్లారు. ఆయన కుమారుడు సిరాజుద్దీన్ మాత్రం ఉద్యోగరీత్యా %ఖూ%లో ఉంటున్నాడు. ఇప్పుడు ఆ ఫ్యామిలీలో అతనొక్కడే మిగిలాడని వారి బంధువులు కు వెల్లడించారు.

## డిసెంబర్లో స్థానిక ఎన్నికలు.. క్యాబినెట్ నిర్ణయం!

**మేకార్తి దినపత్రిక**




: స్థానిక సంస్థల ఎన్నికలపై క్యాబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు అవుతున్న నేపథ్యంలో డిసెంబర్ 1 నుంచి 9 వరకు ప్రజాపాలన వారోత్సవాలు జరపాలని డిసైడ్ అయింది. ఆ తర్వాత ఎన్నికలు నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న క్యాబినెట్ భేటీలో నిర్ణయించారు. దీంతో డిసెంబర్లో స్థానిక ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది.

## లక్షలు వెచ్చించారు లక్షణంగా వదిలేశారు

**మేకార్తి దినపత్రిక**
వాడకుండా వదిలేసిన ఫౌంటెన్ సింగరేణి నిర్మించిన షిర్కే క్వార్టర్ల మధ్యలో నిలిచిన మురుగు నీటిలో పందుల స్వైర విహారం 8వ కాలనీ షాపింగ్ కాంప్లెక్స్ దగ్గరలో మూడు రోడ్ల దగ్గర లక్షలు వెచ్చించి నిర్మించిన ఫౌంటెన్ ఉపయోగించకుండా నిరుపయోగంగా మారింది. కాలనీకి మధ్యలో పార్కుకు దగ్గరగా ఉండటం వల్ల సాయంత్రం వేళ చిన్న పిల్లలు పార్కుకు వెళ్ళిన సందర్భంలో ఫౌంటెన్ దగ్గర నీళ్లు విరజిమడం వల్ల ఆహ్లాదకరంగా ఉంటూ చిన్న పిల్లలు కేరింతలు కొడుతూ తమ సంతోషాన్ని వ్యక్తం చేసేవాళ్ళు. పార్కుకు వచ్చేవారు త్వరలో ఫౌంటెన్ను ఏదైనా సమస్య ఉంటే పరిష్కరించి నడిచే విధంగా చేయగలరని కోరుకున్నారు. షిర్క్ క్వార్టర్ల మధ్యలో మురుగునీరు నిలవడం వల్ల ఏ పందులు స్వైర విహారం చేస్తూ దుర్గంగాన్ని వెదజలుతున్నాయి. సింగరేణి కి చెందిన కాంట్రాక్ట్ కార్మికులు క్వాటర్లకు ముందువైపు మాత్రమే శుభ్రం చేస్తున్నారు కానీ క్వాటర్ల వెనుక భాగంలో విపరీతమైన చెత్తాచెదారం నిండి ఉండి ఉండి వెదజల్లుతుంది. ఫిర్యాదు చేసిన ఒకటి రెండు రోజుల్లో ఏదో ఒక ఏరియాలో కొంత భాగాన్ని శుభ్రపరిచి మరల దాని గురించి మర్చిపోవడమే కానీ పూర్తిగా శుభ్రం చేసిన సందర్భాలు లేవు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సింగరేణి క్వార్టర్ల వెనుక భాగంలో పూర్తిగా చెత్తాచెదారం తొలగించి శుభ్రం చేయించగలరని కార్మికులు విజ్ఞప్తి చేశారు



30

## హసీనాకు మరణశిక్ష.. స్పందించిన భారత్

**మేకార్తి దినపత్రిక**
బంగ్లాదేశ్ మాజీ %ూవీ% షేక్ హసీనాకు ఆ దేశ ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్ కోర్టు మరణశిక్ష విధించడంపై భారత్ స్పందించింది. 'పొరుగు దేశ ప్రజల ప్రయోజనాలకు %×చీణ% కట్టుబడి ఉంటుంది. బంగ్లాలో శాంతి, ప్రజాస్వామ్యం, స్థిరత్వం నెలకొల్పేందుకు సహకారం అందిస్తాం' అని పేర్కొంది. కాగా బంగ్లా అల్లర్ల తర్వాత భారత్కు పారిపోయి వచ్చిన హసీనాకు కేంద్రం ఆశ్రయం కల్పించింది. అయితే ఆమెను అప్పగించాలని బంగ్లా ప్రభుత్వం కోరుతోంది.



## అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన MDR ఫౌండేషన్. అంత్యక్రియలకు ఆర్థిక సహకారం అందించిన మాదిరి ప్రిథ్వీరాజ్.

**మేకార్తి దినపత్రిక**
అనాధగా చివరి ప్రయాణం కూడా ఒంటరిగా అయ్యే పరిస్థితిలో ఉన్న వ్యక్తికి, తనే కుటుంబ సభ్యుడిలా మారి గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించిన %వీణ=% ఫౌండేషన్ ప్రెసిడెంట్ మధు. ముత్తంగి ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని చనిపోయిన అతనికి సంబంధించిన వారు ఎవరు రాకపోవడంతో, ఆస్పత్రి నుండి స్వయంగా తీసుకెళ్లి, అన్ని మానవత్వ పరమైన కర్మకాండలు చేసి అంతిమ సంస్కారాలు నిర్వహించడం జరిగింది. సమాజంలో తమ పని, తమ జీవితాలకే పరిమితమైపోయే ఈ రోజుల్లో, ఇతరుల కోసం ఇలా ముందుకు వచ్చి చేయూతనిచ్చే మనుషులు చాలా అరుదు.



